


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 29 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 243 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

జ్యోతిరావు పూలేకు రేవంత్ నివాళి



# మూడు రోజుల పాటు 'రైతు పండుగ'

హైదరాబాద్, (అక్షరం న్యూస్)
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నేటి నుంచి మూడు రోజుల పాటు 'రైతు పండుగ' నిర్వహించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనున్నారు.రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభసాటి విధానాలు, వివిధ పంట ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సదస్సులో భాగంగా 25 వివిధ విభాగాల ఆధ్వర్యంలో 150 స్టాళ్లను ఏర్పాటు చేశారు.సదస్సుకు అన్ని జిల్లాల నుంచి రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. నేడు జరిగే సదస్సుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులు, ప్రజాప్రతినిధులు, రేపు ఇతర జిల్లాల నుంచి రైతులు హాజరయ్యేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.ఈ సదస్సుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది రైతులు తరలిరానున్నారు. ఆధునిక



# కేంద్రం శుభవార్త..

## ఖాజీపేటలోనే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ




హైదరాబాద్, (అక్షరం న్యూస్)
తెలంగాణకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. కొన్ని దశాబ్ధాల నాటి డిమాండ్.. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా వరంగల్ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై పెటట్టుకున్న ఆశలు త్వరలోనే నెరవేనున్నాయి. రాష్ట్ర విభజన హామీలలో మరో హామీని కేంద్రం నెరవేర్చింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనుంది.ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ఎంయు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాజీపేటలోని ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు రైల్వే బోర్డు లేఖ రాసింది.

# మంత్రి కొండా సురేఖపై కేసు నమోదు చేయండి

## ॰ కోర్టు ఆదేశాలు

హైదరాబాద్, (అక్షరం న్యూస్)
మంత్రి కొండా సురేఖకు మరో దెబ్బ తగిలింది. సినీ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాగార్జున వేసిన పిటిషన్ ను



# వరి వేస్తే ఉరి కాదు.. సిరి అని నిరూపించిన ప్రభుత్వం మాది

పలు స్టాల్స్ ప్రారంభించిన మంత్రులు
మూడు రోజుల పాటు కార్యక్రమాలు
30న సీఎం రేవంత్ రెడ్డి రాక
వరి వేస్తే ఉరి కాదు.. సిరి
క్వింటాకు రూ.500 బోనస్‌తో రైతుల్లో సంతోషం
11 నెలల్లో రైతుల సంక్షేమానికి
54,280 కోట్లు ఖర్చు చేశాం
ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి,
రైతులకు అండగా నిలిచాం
సాగుకు సాంకేతికను జోడిస్తాం
సాంకేతికపై రైతులకు అవగాహన
కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తాం
మంత్రులు దామోదర రాజ నర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు



మహబూబ్‌నగర్ : మహబూబ్ నగర్ కు మూడు కిలోమీటర్ల దూరంలో అమిస్టాపూర్ శివారులో రైతు పండుగ సంబురాలు గురువారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే సంబురాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లు నేడు లాంచనంగా ప్రారంభించారు.. ఈ కార్యక్రమాంలో ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. రైతు విజయోత్సవ సభకు ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి రైతులు వచ్చారు.

# ఫుడ్ పాయిజన్‌లో కుట్రకోణం

నిగ్గు తేలుస్తామంటున్న మంత్రి సీతక్క
త్వరలోనే నిజాలు వెలుగులోకి
వస్తాయన్న మంత్రి
అధికారులుంటే వారిపై చర్యలు
తీసుకుంటాం
రాజకీయనేతలుంటే అరెస్ట్ చేస్తాం..
ఇథనాల్ పరిశ్రమ అనుమతి
పాపం బిఆర్ఎస్ దే
అప్పుడేమో అనుమతులిచ్చి ఇప్పుడేమో
ఆందోళనలు చేస్తున్నారు

హైదరాబాద్, (అక్షరం న్యూస్)
రాష్ట్రంలో వరుసగా వెలుగుచూస్తున్న ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక భారీ కుట్ర కోణం ఉందని మంత్రి సీతక్క అన్నారు. నేడు సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కుట్ర వెనక ఎవరున్నారు అనేది త్వరలో బయట పెడతామని చెప్పారు. కుట్ర దారులు వెనక అధికారులు ఉంటే



ఉద్యోగాలు తీసేస్తామన్నారు. రాజకీయ పార్టీ నేతల కుట్ర ఉందని తమకు అనుమాన ఉందని అన్నారు సీతక్క. విచారణలో వారి భాగస్వామ్యం ఉందని తేలిస్తే అరెస్ట్ లు తప్పవన్నారు..
ఇథనాల్ పరిశ్రమకు అనుమతి ఇచ్చింది బిఆర్ ఎస్ పార్టీనే
నిర్మల్ జిల్లా దిలావర్ పూర్‌లో పరిశ్రమకు అనుమతి ఇచ్చిందే బీఆర్ఎస్ అని సీతక్క చెప్పారు.. బీఆర్ఎస్, బీజేపీలు

# రవాణా శాఖలో పదోన్నతులు..

## ఉత్తర్వులు జారీ !



# టెన్త్ పరీక్షల్లో కీలక మార్పులు..

ఇంటర్నల్ మార్కులు రద్దు
100 మార్కులతో ఫైనల్ పేపర్
ఈ విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి



# విద్యార్థుల కంచాలలో విష ఆహారం

## బాధ్యులపై వేటు వేయాలని కలెక్టర్లకు రేవంత్ ఆదేశం



# వరి వేస్తే ఉరి కాదు.. సిరి అని నిరూపించిన ప్రభుత్వం మాది

స్టాల్స్ ప్రారంభించిన మంత్రులు

పాలమూరులో రైతు విజయోత్సవాలు సందర్భంగా అమిస్తాపూర్ వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రులు తుమ్మల, దామోదర, జూపల్లి ప్రారంభించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు 150 స్టాల్స్‌ను ఇక్కడ ఏర్పాటు చేశారు. ప్రతి స్టాల్ దగ్గరకు వెళ్లి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి, మహబూబ్‌నగర్ ఇంచార్జ్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రైతుల పండుగను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆధునిక సాగు పద్ధతులను నేర్చుకోవడానికి రైతులు చూపిస్తున్న ఆసక్తి చూస్తుంటే చాలా సంతోషం కలుగుతోంది. వ్యవసాయం దండగ కాదు, పండుగ అని చెప్పాం. ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే ఆ మాటను ఆచరణలోకి తీసుకొచ్చాం. 11 నెలల కాలంలోనే 54,280 కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఖర్చు చేశాం.. ఏకకాలంలో 22.5 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుపాయల రుణమాఫీ చేశాం. ఈ వానకాలం సీజన్‌లో సుమారు 67 లక్షల ఎకరాల్లో, 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ రైతాంగం పండించింది. పండిన ప్రతి గింజనూ కొనే బాధ్యత మా ప్రభుత్వానిది. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణకు 8 వేల కేంద్రాలను ప్రారంభించాం.

ఇప్పటికే నాలుగున్నర లక్షల మంది రైతుల నుంచి సుమారు 26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం. రైతుల ఖాతాల్లో 5 వేల కోట్ల రూపాయలు జమ చేశాం. వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం రైతులను బెదిరించింది. వరి వేస్తే ఉరి కాదు.. సిరి అని మా ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది. మా ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు, క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తోంది. వరి మాత్రమే కాదు, కందులు, శనగలు, జొన్నలు, సోయాబీన్ వంటి పంటలకు మద్ధతు ధర ప్రకటించి, కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఇప్పుడు వ్యవసాయమంతా యంత్రాల మీదే నడుస్తోంది. నాటు వేయడం దగ్గర్నుంచి కోత కోసే వరకూ ప్రతి పనికీ యంత్రాలు వచ్చాయి. ఇప్పుడిప్పుడే వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరుగుతోంది. భవిష్యత్తులో యాంత్రీకరణ ఇంకా పెరుగుతుంది. ఈ యంత్రాలు రైతులకు శారీరక శ్రమను తగ్గించడంతో పాటు, పెట్టుబడిని కూడా తగ్గిస్తున్నాయి. సాగుకు సాంకేతికతను జోడించి రైతుల ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. అని వెల్లడించారు.

# విద్యార్థుల కంచాలలో విష ఆహారం

**విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి**
**పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి..**
**విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి**
**జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం..**
**వసతిగృహాల్లో తరచూ ఘటనలో చోటుచేసుకోవడంపై సీఎం ఆగ్రహం..**
**బాధ్యులైన వారిపై వేటు వేయాలని ఆదేశాలు**

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు.

పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు.

విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని%ౌ%. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# మణికొండలో కన్నుల పండుగ అయ్యప్ప స్వామి మహా పడిపూజ








**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 28/ అక్షరం న్యూస్:**
అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సాయి రెడ్డి, నరేష్ గురుస్వామి, అర్జున్ గురుస్వామిలు ఆకాంక్షించారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఈ పడిపూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని స్మరిస్తూ భజన, కీర్తనలతో పాటలు పాడారు. 18 పడిమెట్లకు పూజలు చేశారు. స్వామియే శరణం అయ్యప్ప శరణం.. శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆ



ప్రాంతమంతా మారుమోగింది. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్ప స్వామిని మండల కాలం పూజించటం ద్వారా సుఖసంతోషాలు కలుగుతాయని, శరణం అంటూ ఆశ్రయించిన వారిని వెన్నంటే ఉండి కాపాడే దైవం అయ్యప్ప స్వామి అని అన్నారు. అయ్యప్ప పడి పూజకి పెద్దఎత్తున స్వాములు వచ్చి కార్యక్రమంలో పాలు పంచుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, ఏఎంసి డైరెక్టర్ లక్ష్మీ శ్రీ, మణికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, కార్యనిర్వహణ అధ్యక్షుడు కిరణ్, శ్రీరాములు, తమోదన్, గంగాధర్ శాస్త్రి , లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు 'రైతు పండుగ'

వ్యవసాయ పద్ధతులు, లాభదాయకమైన వ్యవసాయ పద్ధతులు మరియు వివిధ పంట ఉత్పత్తుల గురించి రైతులకు అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు పాల్గొంటారన్నారు.ప్రజాపాలన విజయోత్సవం, రైతు పండగపై విపక్షాలు చేస్తున్న విమర్శలపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకుంటోందన్నారు. మిగిలిన రైతు రుణమాఫీపై 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటన చేస్తారని తెలిపారు.రైతుబంధు ఉత్సవాలకు వేలాది మంది రైతులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పంటలను ప్రదర్శించడానికి స్టాళ్లు, వచ్చే వాహనాలకు పార్కింగ్, తాగునీరు. తాత్కాలిక మరుగుదొడ్లు, మరుగుదొడ్లు, భోజన సదుపాయాలు సిద్ధం చేశారు. పోలీసులు కూడా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు సీసీ కెమెరాల నిఘాలో రైతు పండగ కొనసాగనుంది.

## మంత్రి కొండా సురేఖపై కేసు నమోదు చేయండి

పిటిషన్ను నాంపల్లి కోర్టు పరిగణనలోకి తీసుకుందిఈ క్రమంలో.. వెంటనే కొండా సురేఖపై కేసు నమోదు చేయాలని పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. కొండా సురేఖకు సమన్లు జారీ చేసిన కోర్టు.. వచ్చే నెల 12 తేదీన హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది.

## ఫుడ్ పాయిజన్‌లో కుట్రకోణం

ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకోకుండా 2023 అనుమతి ఇచ్చాయని ఆరోపించారు.. కడప వాళ్లకు కంపెనీకి ఇచ్చింది కెటిఆర్ నని అంటూ అన్నీ వివరాలు త్వరలో బయటపెడతాం' అని స్పష్టంచేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుపై కేటీఆర్ నిస్సిగ్గుగా తమపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు .

కంపెనీ డైరెక్టర్‌గా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి కిరణ్ వ్యవహరించారన్నారు. ఈ ఫ్యాక్టరీలో తలసాని వియ్యకుండు మరో భాగస్వామిగా ఉన్నాడన్నారు.. ఎక్కడెక్కడో తిరుగుడు ఎందుకు అంటూ కెటిఆర్ ను ప్రశ్నించారు సీతక్క. దిలావర్ పూర్ రండి.. ప్రజల మధ్య తేల్చుకుందాం రమ్మంటూ కెటిఆర్ కు సవాల్ విసిరారు.. .చిల్లర రాజకీయాలు డ్రామాలు ఆపడంటూ హితవు పలికారు.

## రవాణా శాఖలో పదోన్నతులు..

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**
రాష్ట్ర రవాణా శాఖలో డీటీసీలకు జేటీసీలుగా, ఆర్టీఓలకు డీటీసీలుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్‌గా పదోన్నతులు పొందిన మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్, శివ లింగయ్య డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్‌గా పదోన్నతులు పొందిన రవీందర్ కుమార్, వాణి,సదానందం,కిషన్, సురేష్ రెడ్డిలు గురువారం మంత్రి నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో సాధ్యమయ్యాయన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ కుమార్, తెలంగాణ గ్రూప్ 1 అధికారుల సంఘం అధ్యక్షుడు మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భం గా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడంతో పాటు రహదారి భద్రతను పెంపొందించడానికి రవాణా శాఖ అధికారులు కృషి చేయాలని మార్గ నిర్దేశనం చేశారు.

## టెన్త్ పరీక్షల్లో కీలక మార్పులు..

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**
తెలంగాణలో 10వ తరగతి పరీక్షల్లో కీలక మార్పులు చేస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటర్నల్ మార్కులను పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇక నుంచి 100 మార్కులకు పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నిర్ణయం ఈ విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి రానుంది.
కాగా, ఇప్పటివరకు ఇంటర్నల్‌కు 20 మార్కులు కేటాయించగా.. 80 మార్కులతో పదోతరగతి ఫైనల్ పరీక్షలను నిర్వహిచేవారు. అయితే ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఫైనల్ పరీక్షలు 100 మార్కులకు జరగనున్నాయి.

## జ్యోతిరావు పూలేకు రేవంత్ నివాళి

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఇవాళ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

## మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్ !

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. రేపు (29న) కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ హస్తినకు బయల్దేరనున్నారు.కాగా, ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు హాజరుకానుండగా.. ఈ సమావేశంలో రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా హాజరుకానున్నారు.



# పాడి పరిశ్రమతో రైతులకు అధిక లాభాలు

## చల్మెడ రాజేశ్వరరావు



**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 28(అక్షరం న్యూస్)**
పాడి పశుపోషణతో రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి కలుగుతుందని కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు అన్నారుఓదెల మండలంలోని మడక గ్రామంలో పాడి రైతుల స్వచ్ఛందంగా నిర్మించుకున్న పాల సేకరణ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా వచ్చిన కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ మడక గ్రామంలో ఐదు లక్షల రూపాయల విలువగల పాల సేకరణ కేంద్రాన్ని అదేవిధంగా పాల ఉత్పత్తి దారుల పాలకవర్గం అధ్యక్షులు గుడిపాటి తిరుపతిరెడ్డి తో కలిసి ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా ఈ పాలసేకరణ కేంద్రానికి డైరీ నుండి లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా గ్రామాలలో ముఖ్యంగా ప్రతి రైతు ప్రతి ఇంటికి ఆవులు మరియు బర్లు తప్పనిసరి పెంచుకోవాలని వాటి వలన రైతులకు అనేక లాభాలు ఉన్నాయని వాటి పాలతో ఉపాధి పొందవచ్చు అదేవిధంగా వాటి ఎరువులు పంటలకు వాడుకోవచ్చని అన్నారు వాటి వలన రైతు అధిక లాభం ఏర్పడుతుందని తప్పకుండా రైతులు ఆ దిశకు ఆలోచన చేసుకోవాలని అన్నారు మేలైన ఆవు దూడల కోసం సాటేడు సెవెన్ ద్వారా 100కు 98% మేలైన ఆడ దూడలు జన్మిస్తాయని ఈ సెవెన్ ఫిఫ్టీ పర్సెంట్ సబ్సిడీతో ఇస్తున్నామని అన్నారు రైతులందరికీ తప్పకుండా వినియోగించుకోవాలని కరీంనగర్ డైరీలో 6000 మెలైన ఆడదూడలు ఉన్నాయని అన్నారు అదేవిధంగా పాడి పరిశ్రమ ద్వారా రైతులకు 15 రోజులకు ఒకసారి అవసరానికి అందుతాయనిదేశంలో రైతుల పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ పాడి పశువులతో ప్రత్యామ్నాయ ఉపాధి పొంది అధిక ఆదాయాన్ని ఆర్జించవచ్చుని
. తమ సంస్థ పక్షాన 440 కోట్ల టర్నోవర్ లో 375 కోట్ల రూపాయల ఆదాయాన్ని పాడి రైతులకు అందజేశామని తెలిపారు. అంతేకాకుండా పాలతో వచ్చిన మిగిలిన ఆదాయం మళ్లీ రైతు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు అంతేకాకుండా పాడి రైతుల ఇంట్లో ఆడపిల్ల కళ్యాణానికి పుస్తెమట్టెలు, పశు బీమా, సబ్సిడీపై దాణా సరఫరా లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో పాల సేకరణ రోజుకు 100 లీటర్లు దాటితే మరింత సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ.. దశాబ్ద కాలం క్రితం ప్రారంభించిన పాల ఉత్పత్తిదారుల సంఘానికి గ్రామ కూడలి పెద్ద బండపై నూతన భవన నిర్మాణం కల నేడు సాకారం అవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. భవన నిర్మాణంలో అనేక ఆటంకాలు ఎదురైనప్పటికీ పాడి రైతుల సహకారంతో పూర్తి చేయగలిగామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్ సుధాకర్ రావు, డైరీ మేనేజర్ అంజిరెడ్డి ,అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్లు రంజిత్ కుమార్, సమ్మయ్య డెయిరీ వెటర్నరీ డాక్టర్ అశోక్ తో పాటు గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి రాపోలు బాపూరావు డైరెక్టర్లు గోదరి లక్ష్మయ్య, శంకర్ ,పర్శయ్య, వన్నారెడ్డి రమేష్, రాజ కొమురయ్య, శంకరయ్య మరియు పాల రైతులు కోమల్ రెడ్డి, ఓదెలు, ఎడ్ల రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కిషోర్ కి ప్రశంసా పత్రం అందజేసిన ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక,నవంబర్28 ,(అక్షరంన్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ఏడూళ్ల బయ్యారం కానిస్టేబుల్ కిషోర్ కి ప్రశంసా పత్రం అందజేశారు.ఈ మధ్యలో జరిగినటువంటి లోక్ అదాలత్ కేసుల్లో అత్యధి టీవీక కేసులు రాజీ చేసినందుకు గాను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. కానిస్టేబుల్ కిషోర్ ని డి.ఎస్.పి రవీందర్ రెడ్డి , సీఐ వెంకటేశ్వర్లు ,ఎస్సై రాజ్ కుమార్ లు అభినందించారు.

# పూలే సేవలు చిరస్మరణీయం

### నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 28/ అక్షరం న్యూస్ :**
మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చదువే ప్రధాన మార్గమని భావించిన మహనీయుడని రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఎర్వ కుమారస్వామి పేర్కొన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని రాజేంద్రనగర్ లో నిర్వహించారు. ఈ మేరకు పూలే విగ్రహానికి క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సంస్కృతి కార్యదర్శి గొంట్యాల శ్రీనివాసులు పాల్గొని పూలమాలలు వేసి పూలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. పూలే ఉద్యమకర్తగా, సంఘ సేవకుడిగా, సామాజికవేత్తగా, మహిళా అభ్యుదయ వాదిగా, నిరంతర మహిళ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. పూలే ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సమాజంలో కులవివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యా అవకాశం, ఉద్యోగ అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని వ్యాఖ్యానించారు. అనంతరం సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి కొంట్యాల శ్రీనివాసులు మాట్లాడుతూ.. పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి శ్రమించారని గుర్తు చేశారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్యం స్ఫూర్తి ప్రదాతగా, కాంతి రేఖగా నిలిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో నవయువ యూత్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**వైద్య శాఖ పరిధిలో అవసరాల గురించి నివేదిక అందించాలి..**
**డిసెంబర్ 6న వైద్యారోగ్య శాఖ మంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో**
**ఏర్పాట్లపై చర్చించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం/ తల్లాడ నవంబర్ -28: (అక్షరంన్యూస్)**
డిసెంబర్ 6న జిల్లాకు రానున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో డిసెంబర్ 6న జిల్లాలో జరిగే వైద్యారోగ్య శాఖ మంత్రి పర్యటనకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి డిసెంబర్ 6న ఉదయం 10-30 గంటల వరకు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఖమ్మం జిల్లాకు చేరుకొని జిల్లా ఆసుపత్రి , మాతా శిశు సంరక్షణ కేంద్రం సందర్శిస్తారని అన్నారు. ఆస్పత్రి పరిసరాల్లో పారిశుధ్య పనులు, ఆసుపత్రిలో సైన్ బోర్డుల ఏర్పాటు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యరోగ్య శాఖ పని తీరుపై సుదీర్ఘ సమీక్ష ఉంటుందని, ఈ సమావేశానికి వైద్యాధికారులు, సిబ్బంది హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యశాఖ పరిధిలో జిల్లాకు ఉన్న అవసరాల గురించి ప్రతిపాదనలు రేపటి వరకు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.
వైద్య శాఖ పని తీరు, మన దగ్గర ఉన్న వైద్య ఆరోగ్య వ్యవస్థ, రోగులకు అందుతున్న సేవలను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో సీనియర్ సిటిజెన్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవలు, అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల వివరాలను వివరించాలని అన్నారు. వైద్యాధికారులు, వివిధ విభాగాల సిబ్బందితో మంత్రి ఇంటరాక్ట్ అవుతారని కలెక్టర్ తెలిపారు. సమీక్ష తర్వాత భోజన విరామం అనంతరం మంత్రి వైద్య కళాశాల నిర్మాణ స్థలం వద్దకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు

### - గండిపేట్ మండల తహశీల్దార్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 28/ అక్షరం న్యూస్ :**
గండిపేట్ మండల పరిధిలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు కఠినంగా వ్యవహరిస్తామని ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గండిపేట్ మండల పరిధిలోని వట్టినాగులపల్లి సర్వేనెంబర్ 132 లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలను చేపడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు ప్రహరీలను ఎమ్మార్వో ఆదేశాల మేరకు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. మండల పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా ప్రజలు తమ దృష్టికి తేవాలన్నారు. తమ దృష్టికి వచ్చిన అక్రమాలపై తక్షణమే స్పందిస్తున్నామన్నారు. చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేసేది లేదని వెల్లడించారు. ప్రభుత్వ భూముల జోలికి వస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**
**పొరుగు రాష్ట్రం ధాన్యం మన రాష్ట్రంలోకి రాకుండా**
**చెక్ పోస్ట్ వద్ద కట్టుదిట్టంగా విధుల నిర్వహణ...**
**మధిరలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్..**





**ఖమ్మం/ నవంబర్ 28 (అక్షరంన్యూస్)**
ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి తరలించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మధిర ప్రాంత పరిధిలో విస్తృతంగా పర్యటించారు. మధిరలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, సీసీఐ ద్వారా దెందుకూరు లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం, మధిర మండలం సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ , ఎర్రుపాలెం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేయాలని అన్నారు. నాణ్యమైన ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రానున్న మూడు వారాలలో ధాన్యం ఎక్కువ పరిమాణంలో రానున్నట్లు వ్యవసాయ శాఖ నుంచి సమాచారం అందుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి అయ్యే విధంగా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా సాయంత్రం 6 గంటల లోపు వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేయాలని పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, రైతులందరూ పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. మన పొరుగు రాష్ట్రాలలో సన్న రకం ధాన్యానికి బోనస్ లేనందున మన రాష్ట్రంలో వచ్చి అమ్మే ప్రయత్నం చేస్తారని, రాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట మధిర మండల తహసీల్దార్ ఆర్. రాంబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కాలేజీ యజమానిని బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేసిన బీఆర్ ఎస్ నాయకుడి రిమాండ్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 28/ అక్షరం న్యూస్ :**
ఇంజనీరింగ్ కాలేజీ యజమానులను బ్లాక్ మెయిల్ కు పాల్పడుతూ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ఓ బీఆర్ఎస్ యువ నాయకుడిని నార్సింగి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజర్ శ్రీపతి నారాయణరెడ్డిని డబ్బులు ఇవ్వాలంటూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడు. శ్రీపతి నారాయణ రెడ్డిపై సుదీర్ఘకాలం పాటు బెదిరిస్తుండటంతో పాటు రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో శ్రీపతి నారాయణరెడ్డి ఈ నెల 16 వ తేదీన నార్సింగి పోలీసులకు ఫిర్యాదుచేశాడు. ఈ మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని ప్రశాంత్ కోసం గాలించారు. ఈ మేరకు నార్సింగి పోలీసులు ఫిలిం నగర్ పోలీసుస్టేషన్ సమీపంలో నిందితుడిని రాజేంద్రనగర్ కోర్టులో హాజరు పరిచారు. కోర్టు నిందితునికి 24 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది.

# డ్రగ్స్ నియంత్రణకై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రతి మండల పరిధిలో వారానికి రెండు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ..**
**సామాజిక మాధ్యమాల ద్వారా డ్రగ్స్ వాడకం నివారణపై ప్రచారం చేయాలి...**
**డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలి...**
**డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మ / తల్లడ నవంబర్ -28 (అక్షరంన్యూస్)**
జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ ప్రాధాన్యత అంశంగా అధికారులు పని చేయాలని, ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి రాబోయే 3 నెలల పాటు డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ, వీటి వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం నిర్వహించుటకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో బృందాలు ఏర్పాటు చేస్తూ, వారానికి 2 విద్యా సంస్థలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటూ క్యాంపెయిన్ చేపట్టాలని అన్నారు. డ్రగ్స్ వాడకం మనిషిపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిపే వీడియోలను గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న స్పీకర్లను గుర్తించి డ్రగ్స్ వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి , ఆర్థికంగా కలిగే నష్టాలను వివరించే విధంగా అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సోమవారం నాటికి అవగాహన కార్యక్రమాల్లో ఏం మాట్లాడాలో నిపుణులతో మాట్లాడి ఫైనల్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు



అనువైన భవనం గుర్తించాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ అలవాటు ఉన్న వారిని అక్కడ చేర్పించి వారికి అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ కు బానిసలు అయిన యువకులు, పిల్లలపై కేసులు నమోదు కాకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన కౌన్సిలింగ్ చేసి డి అడిక్షన్ సెంటర్ ద్వారా డ్రగ్స్ వాడకం బానిసత్వం పోయేలా చర్యలు తీసుకోవాలని, డి అడిక్షన్ కేంద్రంలో చేరే వ్యక్తుల వివరాలు బయట ఎక్కడ తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కు అరగంట, క్రీడలు ఆడేందుకు అరగంట షెడ్యూల్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.సమీక్ష లో లిఅదనపు కలెక్టర్, మాట్లాడుతూ,లి ప్రతి మండలంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.డబ్ల్యూ.ఓ. రాంగోపాల్ రెడ్డి, మధిర షేర్ ఎన్.జి.ఓ. డైరెక్టర్ జి. గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు గోపాల్ స్వామి, ఎం. హనుమంతరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ రాష్ట్ర స్థాయి పోటీలకు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**చొప్పదండి /కరీంనగర్, నవంబర్ 28 (అక్షరం న్యూస్ )**
చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ -2024 రాష్ట్ర స్థాయి పోటీలకు రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక అయ్యారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల విద్యార్థులు బీ.రిశ్వంత్ పదవ, డీ..హర్షిత్ తొమ్మిదవ, కే..తేజేశ్వర్ ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సెయింట్ జార్జ్ స్కూల్, కొత్తపల్లి లో గురువారం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 టాలెంట్ టెస్ట్ పోటీలలో ఎంపికై డిసెంబర్ నెలలో 14వ తేది నుండి 16వ తేది వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను, మెంటర్ టీచర్ సుధాకర్ రెడ్డి ( లైబ్రేరియన్ ) ను, వారి హౌస్ పేరెంట్స్ ను,క్లాస్ టీచర్స్ ను, అధ్యాపకులను, ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ కర్నల్ కే సి రావు, ప్రిన్సిపల్ శ్రీ జి శ్రీకాళహస్తి, వైస్ ప్రిన్సిపల్ కె..శ్రీనివాస్,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు లు అభినందించారు.



# కొత్తగూడెం ఇల్లందు గెస్ట్ హౌసులో జరిగిన 50వ స్ట్రక్చర్ సమావేశంలోయాజమాన్యానికి మరియు ఏఐటీయుసి (గుర్తింపు సంఘం)మధ్య జరిగిన అంశాల మీద ఏకాభిప్రాయం కుదిరింది.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 28 నవంబర్/ అక్షరం న్యూస్:**

50వ స్ట్రక్చర్ సమావేశం లో సింగరేణి యాజమాన్యం తో ఏఐటీయూసీ మధ్య జరిగిన ఏకాభిప్రాయం కుదిరింది.మైనింగ్ స్టాఫ్ సూపర్వైజర్స్ ట్రేడ్స్ మెన్ ఈపి ఆపరేటర్లకు మెడికల్ అండ్ ఫిట్ అయితే వారికి షూటబుల్ ఎంప్లాయిమెంట్ మీద చర్చించడం జరిగింది.ఇందులో మైనింగ్ టెక్నికల్ సూపర్వైజర్లకు మెడికల్ అన్ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయ్మెంట్ ఇవ్వడానికి అంగీకారం కుదిరింది.

ట్రేడ్స్ మేన్ లకు మరియు ఈపీ ఆపరేటర్లకు చైర్మన్ తో జరిగే వచ్చే సమావేశంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.డిస్మిస్ అయిన జె ఎం ఈ టి అందర్నీ తిరిగి జె ఎం ఈ టి లుగా తీసుకోవడా నికి అంగీకరించారు. మిగతా డిస్మిస్ అయిన వారిని కమిటీ వేసిపరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రైవేట్ వారితో నడిపిస్తున్న క్యాంటీన్లను కంపెనీ నడపడానికిఅంగీకరించారు. క్వాలిటీ/ క్వాంటిటీ పెంచదానికి మరియు కాంట్రాక్టు కార్మికులకు కూడా నేను సదుపాయము కల్పించడానికి ఒప్పుకున్నారు.ఈపీ ఆపరేటర్లు డి -సి, సి-బి ఖాళీలతో నిమిత్తం లేకుండా టైం బావుండు ప్రమోషన్లు ఇవ్వడానికి అంగీకరించారు.మెరిట్ స్కాలర్షిప్లను గతంలో 2000 ర్యాంక్ ఉంటే దీనిని ఎనిమిది వేల ర్యాంకు వరకు ఇవ్వడానికి ఒప్పుకున్నారు.

ౠౘా ౚాజ% మరియు %జ్జూౠ% లను సపరేట్ చేసి ఇన్సెంటివ్ ఇవ్వడానికి అంగీకరించారు. వేజ్ బోర్డు లో లేని 11 రకాల అలవెన్స్ లను పెంచుటకు అంగీకరించారు. కొత్త ఇన్సెంటివ్ ను కమిటీ వేసి పరిష్కరించడానికి అంగీకరించారు. ఎన్-1 తీసివేయడానికి ఆడిటు బోర్డులో ఆమోదం తీసుకొని అమలు చేయడానికి అంగీకరించారు. మారు పేర్లు,విజిలెన్స్ కేసులు, మరియు పెండింగ్ డిపెండెంట్ కేసులు వచ్చేనెల జరిగే సిఎన్ఎండి సమావేశంలో చర్చించి పారష్కరించాడానికి అంగీకరించారు. ట్రేడ్స్ మెన్లకు జురడిక్షన్ అమలు చేయడానికి సర్కిల్ ఇస్తారు. హెల్పర్ల విషయంలో డిసెంబర్ లో జరిగే చైర్మన్



గారితో జరిగే సమావేశంలో నిర్ణయిస్తారు. క్యాడర్ స్కీములను మూడు నెలల్లో పరిష్కరించడానికి అంగీకరించారు. డిసెంబర్ నుండి మార్చ్ వరకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యూనియన్ డిమాండ్ మేరకు యాజమాన్యం అంగీకరించింది. స్ట్రక్చర్ సమావేశంలో వి. సీతారామయ్య, అధ్యక్షులు, కొరిమి రాజ్ కుమార్, ప్రధానకార్యదర్శి, మిరియాల రంగయ్య, కె. సారయ్య, కె వీరబద్రయ్య, వై వి రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, వంగ వెంకట్, రామ్ గోపాల్ గారలు పాల్గొన్నారు.

## పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు

### -నిప్పుపెడితే భూమి సారాన్ని కోల్పోతుంది.
### -డిడిఏ భూక్య చత్రు నాయక్.

శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 27/అక్షరం న్యూస్..

వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. శంకరపట్నం మండలం కరీంపేట వరి కొనుగోలు కేంద్రం లో గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైతు శిక్షణ కేంద్రం డి.డి.ఏ భుక్యా చత్రు నాయక్ హాజరయ్యారు.చత్రునాయక్ వ్యవసాయ రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది.ముఖ్యంగా నత్రజని,ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది.దిగుబడీ పోతుందని,భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి అన్నారు. వరికొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల గాలి,నేల కలుషితమవుతుంది.పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి.వరికొయ్యలను పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. దున్నే ముందు తప్పనిసరిగా ఎకరానికి 50 కిలోల సింగిల్



సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు,గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి.మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుంది. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీధర్,ఏఈఓ స్రవంతి,రైతులు పాల్గొన్నారు.

## పూలే నేటి యువతకు ఆదర్శనీయుడు

**- శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 28/ అక్షరం న్యూస్ : మహాత్మా జ్యోతి రావు పూలే నేటి యువతకు ఆదర్శనీయుడని శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ అన్నారు. జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ రాజేంద్రనగర్ లోని జ్యోతి రావు పూలే విగ్రహంకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూలేను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రిమ, ప్రికన్, రాహుల్, కిరణ్, మల్లేష్, నిఖిల్, సన్నీ రాజ్, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకి ఆర్నకొండ విద్యార్థుల ఎంపిక



**చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 28 (అక్షరం న్యూస్ )**

జిల్లా స్థాయిలో జరిగిన చెకుముకి ప్రతిభ పాట పరీక్షల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆర్నకొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందము అభినందించారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి
### కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి.

శంకరపట్నం/కరీంనగర్ /నవంబర్ 28/అక్షరం న్యూస్..

పెండింగ్ కేసుల దర్యాప్తులో వేగం పెంచాలని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం కేశవపట్నం పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరి తగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలన్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ పాత నేరస్తులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.సైబర్ నేరాల బారినపడకుండా స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. గంజాయి రవాణా,అక్రమఇసుక,అక్రమ తరలిస్తున్న పిడిఎస్ రైస్ రవాణా ను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్ గౌడ్,ఎస్సై కొత్తపల్లి రవి,ఏఎస్ఐ మొగురం సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థులకు అభినందన



**చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 28( అక్షరం న్యూస్ )**

జిల్లాస్థాయిలో కరీంనగర్ సెయింట్ జార్జ్ ఉన్నత పాఠశాల యందు చెకుముకి సైన్స్ ప్రజ్ఞాపాటవ పరీక్షలు జరిగాయి. ఈ పోటీలలో 16 మండలంల నుంచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొందినటువంటి పాఠశాలల టీమ్స్ జిల్లా స్థాయిలో పాల్గొన్నారు.ఈ ప్రతిభాపాటవ పరీక్షలు జిల్లా సమగ్ర శిక్ష సహాయ సహకారాలతో జరిగాయి. ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుంచి చొప్పదండి మండలము అర్నకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు అరవింద్, సాయి శ్రీ హర్షిత్ , శృభునిహస్ ప్రథమ స్థానంలో రావడంవల్ల రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడినారు. అంతేకాకుండా రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం పట్ల మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నర్మద హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ స్థానంలో రావాలని జిల్లా పేరు నిలబెట్టాలని కోరడమైనది.

## రూ. 53 లక్షల గంజాయి పట్టివేత.

**ఏపీ నుంచి పూణేకు తరలి వెళ్తున్న గంజాయి.**
**భద్రాచలం ఆర్‌టిఓ చెక్ పోస్ట్ వద్ద పట్టివేత .**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం /28 నవంబర్/ అక్షరం న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ డొంకరాయి నుంచి మహారాష్ట్రలోని పూణేకు 210 గంజాయిని కారులో తరలిస్తూ ఉండగా భద్రాచలం ఆర్ టి ఓ చెక్ పోస్ట్ వద్ద భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీం ఉన్నిసా బేగం సిబ్బంది కలిసి గురువారం పట్టుకున్నారు.పట్టుకున్న 210 కేజీల గంజాయి విలువ రూ 53 లక్షలు ఉంటుంది.గంజాయితోపాటు ఐదు లక్షల విలువ చేసే కారు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.గంజాయిని పట్టుకున్న భద్రాచలం ఎక్సైజ్ పోలీసులను సీఐ రహీం ఉన్నిసా బేగం, ఎస్సై అల్లూరి సీతారామరాజు సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి, జాయింట్ కమిషనర్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ అభినందించారు.

## హాస్టల్ విద్యార్థినులకు స్వెటర్లు పంపిణీ చేసిన కలెక్టర్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/మంచుపల్లి/ 28 నవంబర్/ అక్షరం న్యూస్ :**

కొత్తగూడెం చుంచుపల్లిలోని ఎస్సీ బాలికల ప్రీ మెట్రిక్ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, అనంతరం స్వెట్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చలి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థినిలకు రక్షణ కోసం స్వెటర్లను అందజేయడం జరిగిందన్నారు. హాస్టల్ లో ఉండే విద్యార్థినిలకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని వార్డెన్ కు సూచించారు. హాస్టల్ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, హాస్టల్ వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు...



## విద్యార్థులు విలువలతో కూడిన విద్యా విధానాన్ని అలవర్చుకోవాలి.

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం లీగల్/ 28 నవంబర్/ అక్షరం న్యూస్ :**

ప్రస్తుత సమాజంలో విలువలతో కూడిన విద్య సమాజానికి చాలా అవసరమని న్యాయమూర్తి అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిబాపూలే బాలుర డిగ్రీ మరియు జూనియర్ వసతి గృహం అన్నపురెడ్డిపల్లిలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి. భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు.వ్యక్తి ఆత్మవిశ్వాసం చదువు వలన బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, అన్నపురెడ్డిపల్లి ఏ ఎస్ఐ ప్రసాద్, ప్రిన్సిపాల్,హాస్టల్ వార్డెన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వసతి గృహానికి న్యాయమూర్తి ఆకస్మిక తనికి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ 28 నవంబర్/ అక్షరం న్యూస్:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, గురువారం రామవరం లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం మరియు ఎస్సీ ఉమెన్స్ హాస్టల్ ను న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ జన్మదిన వేడుకలు.

**వేడుకల్లో పాల్గొన్న మొహమ్మద్ నజీర్ ఉత్తమ రక్త దాత అవార్డ్ గ్రహీత.**



**ఖమ్మం జిల్లా/ 28 నవంబర్/ఖమ్మం టౌన్/ అక్షరం న్యూస్:**

కూరపాటి ప్రదీప్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ఉత్తమ రక్త దాత అవార్డు గ్రహీత నజీర్ డాక్టర్ ప్రదీప్ గురించి నజీర్ మాట్లాడుతూ

తలసేమియా వ్యాధి తో బాధ పడుతున్న పసి పిల్లలకు ఉచితంగా వైద్యం అందించడంలో నిర్జీవంగా నిద్రిస్తున్న తలసేమియా బాధిత చిన్నారులను తట్టి లేపాడు.డాక్టర్ అనే పదానికి సరైన నిర్వచనం గొప్ప వ్యక్తిత్వం ఉన్నవారు. మీకేం కాదంటూ భరోసా ఇస్తూ పసిపిల్లలకు ఎంతో ధైర్యాన్ని నింపుతూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తూ ఏ సమయంలో నైనా అందుబాటులో ఉంటూ ఓవైపు విధి నిర్వహణకై అడుగులు వేస్తూనే...మరోవైపు సమాజ హితమే తన మతం గా సాగుతున్న ఆత్మీయ డాక్టర్ ప్రదీప్ కుమార్ సార్ కు జన్మ దిన శుభాకాంక్షలు అని తెలిపారు.



# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహానేత

## - అస్పృశ్యత నివారణకు ఎనలేని పోరాటం



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 28.**

స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య కొనియాడారు మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని పూలే సెంటర్లో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువంటే తెలియని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆ రోజుల్లో శ్రీ విద్యకు పెద్దపీట వేసే విధంగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించి తన భార్య తోటి అనేకమంది స్త్రీలకు విద్యను అందించి స్త్రీలు విద్యాపరంగా ఎదుగుదలకు దారి చూపిన మహానేత సంఘసంస్కర్తలు జ్యోతిరావు పూలే, అటువంటి వ్యక్తులు స్మరించుకునే హక్కు ప్రతి ఒక్కరు కూడా ఉందని మనం గర్వంగా చెప్పుకోవొచ్చు, ఈరోజు స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారంటే వారు ఆరోజు పోరాటపటిమనే కారణం, బ్రాహ్మణ సమాజాన్ని ఎదిరించి ధిక్కరించి ఎన్నో ఆటుపోట్లు పడి ఆ రోజుల్లో ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తులు జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పూలే దంపతులు. వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం స్త్రీలకు పెద్దపిట్ట వేస్తూ అనేక సంక్షేమా పథకాలు అమలు పరుస్తూ.. అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాంగనే ప్రగతి భవన్ పేరుని జ్యోతిరావు పూలే భవనగా పేరు మార్చి, ఆ భవనంలో ఒక దళిత ఉపముఖ్యమంత్రి అయినా భట్టి విక్రమార్కేకు అంకితం చేసిన ఘన చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు ఇంచార్జ్ బీమా నాయకు 17 వార్డు కాంగ్రెస్ పార్టీనాయకులు...అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావుఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్టీపీసీసీ %ూు% సెల్ కోఆర్డినేటర్ వెంకట్ నాయక్, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింగ్రాల రాందాసు, తప్పెట్ల బాబురావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అరున్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శిలు బొల్లు రాజు, బండారు చిరంజీవి, టౌన్ ప్రెసిడెంట్ %×చీుఖజ% మాందాటి శ్రీనివాస్, మైనార్టీ సంఘం నాయకులు, ఎండి నాజర్ ఫయాజ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ నిమ్మల శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపురం వీరన్న, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షరాలు భూక్య విజయలక్ష్మి మహిళా నాయకులు రాజమ్మ సరస్వతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ సింగ్, దండం వెంకన్న రామనుబోయిన వీరన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ టౌన్ ప్రెసిడెంట్ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు శివ యాదవ్, గడిపల్లి చరణ్ 12 వ వార్డు ఇంచార్జ్ ఆవుల సతీష్, గాంధీ పురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావిశెట్టి శేఖర్ రామకృష్ణ, బావుసింగ్,13వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల సంతోష్, నల్లమాష రవీందర్, రాజేష్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిశాల వెంకన్న, షాకుల అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2024 కు ఎంపికైన ఉపాధ్యాయుడు

### అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### లిఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2024కు జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు దూసి కౌండిన్య ఎంపిక

### నవంబర్ 30న ఐఐటీ గౌహతి వేదికగా వైజ్ఞానిక పండుగ



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -28 అక్షరం న్యూస్బీ**

ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2024 కు ఎంపికైన ఉపాధ్యాయిడు దూసి కౌండిన్య ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం వాణీ ఉన్నత పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు దూసి కౌండిన్య కేంద్ర ప్రభుత్వ శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వ శాఖతో పాటు అనుబంధ మంత్రిత్వ శాఖలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ (ఐ.ఐ.ఎస్.ఎఫ్) -2024కు ఉపన్యాసకుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉపాధ్యాయున్ని అభినందించారు. ఐఐటి గౌహతిలో నవంబర్ 30 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు జరిగే ఈ ఫెస్టివల్ లో "సైన్స్ ఎ రౌండ్ అజ్" అనే అంశం పై కౌండిన్య ప్రసంగించనున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొను ఉపన్యాసకులలో దక్షిణ భారత దేశం నుండి,ప్రాతినిధ్యం వహిస్తున్న ఉపాధ్యాయుడు మన జిల్లాకు చెందిన వాడు కావడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 28 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను గురువారం రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న మాట్లాడుతూమహాత్మ జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు ఉద్యమిద్దాం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహానుభావుడు అని అన్నారు.సమాజంలో అణగారిన వారి అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రామగుండం ఆర్ జి 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి,రామగిరి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, రామగిరి మండల ప్రచార కన్వీనర్ ముస్త్యల శ్రీనివాస్, తాజా మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, ఐ ఎన్ టి యు సి నాయకులు సందేల కుమార్, వెంకటేష్,పీవీ గౌడ్, శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మైధం వరప్రసాద్, ఇర్ల రాజయ్య, గ్యాస్ రవీందర్ రెడ్డి,ఒర్రె సది,గాజుల భూమయ్య గౌడ్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## జేఎన్టీయూసీ విద్యార్థులకు వైద్య పరీక్షలు




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 28 అక్షరం న్యూస్:**

హైదరాబాదుకు చెందిన సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి అనుమతితో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య పరీక్షల్లో భాగంగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన క్యాంపుకు అపూర్వ స్పందన లభించింది. గురువారం కళాశాలలోని ఇండోర్ గేమ్స్ షెడ్లో విద్యార్థులకు దంత, రక్తహీనత వైద్య పరీక్షల క్యాంపును ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించగా వేయి ముందికిపైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకునేందుకు విద్యార్థులు బారులు తీరారు. రక్తహీనత ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేశారు. ఎన్టీపిసి సౌజన్యంతో నిర్వహిస్తున్న క్యాంపుల్లో దంత వైద్య పరీక్షలు చేసుకున్న ప్రతి విద్యార్థికి కిట్లు ఇస్తున్నామని, మంథని జేఎన్టియు విద్యార్థులకు రెండు రోజుల్లో ఇవ్వనున్నట్టు రోహిణి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కళాశాలలోని విద్యార్థులకు సేవా దృక్పథంతో ఉచితంగా వైద్య సేవలందించి మందులు అంచజేసినందుకు ప్రిన్సిపాల్ రోహిణి ఫౌండేషన్కు కృతజ్ఞతలు. తెలిపారు. కార్యక్రమంలో పింగిళి కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సదానందం, శ్రీధర్, పరిపాలనాధికారి చినాల. సుమన్, వైద్యులు అలేఖ్య, వంశీకృష్ణ, సంగీత, ప్రీతి, సౌశిల్య, చందన, నిధిన్, దీపిక, అమృత, శ్వేత, శివాని, ఉమ, భార్గవి, కళాశాల టీచింగ్, నాన్టీచింగ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి గ్రంథాలయానికి 72 పుస్తకాల పంపిణీ



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 28, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామ గ్రంథాలయానికి 72 పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ గురువారం గ్రంథాలయానికి అందజేశారు. గర్రెపల్లి గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్ కు గర్రె పల్లి గ్రామ నిరుద్యోగులు గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు పుస్తకాలు కావాలని కోరగా వెంటనే స్పందించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా గ్రంథాలయ శాఖ ద్వారా పుస్తకాలను అందించారు. యువత నిత్యం గ్రంథాలయాలకు వెళ్లి పేపర్లను పుస్తకాలను గ్రూప్స్ సంబంధించిన పుస్తకాలను పాఠకులు వినియోగించుకోవాలని కోరారు.

## గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

### ... డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ




**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -28 అక్షరం న్యూస్**

గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్బంగా లిజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ,లి మన పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 28 స్కానింగ్ కేంద్రాలు పనిచేస్, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 31 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశు వుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. గత మూడు నెలలుగా జిల్లాలోని 18 స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి 67 ఫారం ఎఫ్ లను ఆడిట్ చేశామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో పాల్గొన్న లిఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ,లి స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ కమ్యూనిటీలో అధికంగా అబార్షన్లు జరుగుతున్నాయో స్టడీ చేసి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటిలో 2 నూతన స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ లను , 3 స్కానింగ్ కేంద్రాల రెన్యూవల్ కు సిఫారస్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లాస్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీరాములు, డెమో వెంకటేశ్వర్లు, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబులపై కొరడా..!

### పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ వారికీ మద్యం సేవించి పట్టుబడితే జైలుకే...

### ముగ్గురికి జైలు శిక్ష..11 మందికి రూ.11,400/- లు జరిమానా..

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 28 అక్షరం న్యూస్**

మందుబాబులపై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకనిఘా పెట్టారు. తాగి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కేసు నమోదు చేసి జరిమానాలతో సరిపెట్టకుండా కోర్టు ముందు హాజరు పరిచి ఏకంగా జైలుకు తరలించడం జరుగుతుంది. గత కొద్ది కాలంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ వారి సిబ్బంది వాహన తనిఖీలలో మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను గౌరవ కోర్టు ముందు హాజరుపరచగా జడ్జి విచారించి మందుబాబులకు ట్రాఫిక్ వీధులు నిర్వహించాలని, కోర్టు క్లీనింగ్ పనులు చేయాలని, కొంతమందికి జరిమానాలు మరియు కొంతమందిని జైలు శిక్ష విధించడం జరుగుతుంది. అదేవిధంగా ఈరోజు 14 మంది మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని పెద్దపెల్లి కోర్టులో హాజరుపరచగా జడ్జి .మంజుల విచారించి 11 మందికి రూ.11,400/- లు జరిమానా విధించారు సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందినఈరెల్లి సతీష్ కు 3 రోజులు, మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట కు చెందిన మొగుళ్ల సంతోష్ కు 2 రోజులు,పెద్దపల్లి పట్టణం ఉదయ్ నగర్ కు చెందిన ఎలుకపల్లి సతీష్ కు 2 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ... ప్రమాదాల నివారణే లక్ష్యంగా మందుబాబులపై ప్రత్యేక దృష్టి సారించాం అని రోడ్డు ప్రమాదలలో అత్యధికంగా జరిగేవి మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అని అన్నారు. జరిమానాలు విధిస్తున్న చాలామందిలో మార్పు రావడంలేదని పలుమార్లు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన వారిని కోర్టు లో హాజరు పరచగా జడ్జి జైలు శిక్షతోపాటు జరిమానా లు కూడా విధిస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ సోమవారపు లావణ్య ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక గౌతమ్ నగర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ సోమవారపు లావణ్య ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం రేకుర్తి కంటి ఆస్పత్రి వారి సౌజన్యంతో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు వందమంది శిబిరంలో పాల్గొనగా వారికి షుగర్ మరియు బిబి టెస్టులను చేసి నేత్ర వైద్య శిబిరము లో 20 మంది వారికి ఆపరేషన్ కొరకై రేకుర్తి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మగువ ప్రెసిడెంట్ సునీత, బీనా, తిరుమల,సత్గుణ, స్వరూప,జ్యోతి పాల్గొన్నారు.

## నేరాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకం






**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 28.**

నేరాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకమని షీ టీం ఎస్సై సునంద అన్నారు. జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని కురవి మండలంలోని నాగార్జున విద్యాలయంలో షీ టీం భరోసా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సునంద మాట్లాడుతూ నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని తెలిపారు. దాదాపు 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో నిర్వహించినారు.విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవర్ నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. మా షీ టీం మొబైల్ నెంబర్స్ వాట్సాప్ నెంబర్స్ 871 2656 935 790 11 42 009 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో మరియు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు. కురవి ఎస్సై సతీష్ మాట్లాడుతూ - విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తత గా ఉండాలని పేర్కొన్నారు. లోన్ యాప్,లాటరీ పార్ట్ టైం జాబ్స్ ,విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పాన్ కార్డు అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్ పేర్లతో సైబర్ మోసాలు మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి తక్షణం కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు.మీకు ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 100 కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి మానవ అక్రమ రవాణా ఏ విధంగా జరుగుతుంది ,విద్యార్థులు ఎలా జాగ్రత్తగా ఉండాలి అని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజా వ్యవహరించారు. భరోసా భరోసా యొక్క విధులు ఫోక్సో చట్టాలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి భరోసా లాయర్ సాహిత్య వివరించారు.ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాలయం కరస్పాండెంట్ రవి సార్ ర సీనియర్ వారి అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ,రమేష్,భరోసా స్టాప్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

### సంవత్సరం గడవకముందే 51 మంది విద్యార్థుల ప్రాణాలు తీసుకున్న ప్రభుత్వం

### కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 28 అక్షరం న్యూస్**

ఏబీవీపీ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారని మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు వారు మృత్యుని జయించి బతికారు ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుందని మద్యానికి మంత్రి ఉండగానే విద్యకు మంత్రి లేడు ఈ ప్రభుత్వం విద్యార్థుల కోసం అసలు పట్టించుకోవడం లేదని అన్నారు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు ఎక్కడైనా ఏమైనా సంఘటన అధికారులు అస్సలు స్పందించడం లేదు అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ జోనల్ ఇంచార్జ్ దినేష్ నాయకులు ముమ్మడి అరవింద్ శివకుమార్ మణికంఠ ఉదయ్ కిరణ్ శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -17 తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి**

**కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ 100 శాతం పూర్తి చేయాలి -మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -28 అక్షరం న్యూస్**





ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కింద నాణ్యమైన ఆహారం అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలంలోని నాగారం పి.పి.సి,కన్నాల పి.పి.సి ,గుంజపడుగు పి.పి. సి, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ , చిల్లపల్లి ఐ .కే. పి. గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కన్నాల గుంజపడుగు గ్రామాలలోని సెంటర్ లను ఈరోజు సాయంత్రం లోపు లిఫ్ట్ చేయాలనీ, వర్షం వస్తే ఇబ్బంది అవుతుంది కాబట్టి వెంటనే పంపాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ఉన్న సరుకులను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.మధ్యాహ్నం భోజనం కింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటనలో అగ్రికల్చర్ ఏ.డి.అంజనీ, సిబ్బంది నరేష్, పద్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని బోధించిన సమానత్వ వాది పూలే

**మహబూబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 28.**




సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని బోధించిన మానవత్వ వాది మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, పురపాలక సంఘ సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ సుర్నపు సోమయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడెల రామ్మూర్తిలు కొనియాడారు.గురువారం పట్టణంలోని భగత్ సింగ్ నగర్ కాలనీ పత్తిపాక లలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జోతిభా పూలే 134వ వర్ధంతి సభలు జరిపి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి గా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పురాణ , ఇతిహాసాలు చరిత్ర కాదని, అవి బ్రాహ్మణ ఆధిక్యత స్తిర పరచుకోటానికి రాసిన అసత్యాలు- అర్ధసత్యాల కల్పనల కట్టు కథలని హేతువాద దృక్పథంతో మొదటగా చెప్పినమహనీయుడని చెప్పారు వాడన్నారు.పురాణాలలోని నాయకులలో త్యాగశీలి బలిచక్రవర్తిని తన ఆదర్శమూర్తిగాభావించాడన్నారు.పురాణాలలో పితృస్వామ్య ఆధిక్యత కోసం కన్నతల్లి రేణుకను, బ్రాహ్మణుల అధికార సుస్థిరత కోసం రాజులందరిని తలలు నరకిన పరశురాముడిని అందరికంటే మహా దుర్మార్గుడిగా భావించాడని చెప్పారు. తన భార్యకు చదువు నేర్పించి , ఆమె చేత బాలికా పాఠశాలలను పెట్టించినవాడు, ఆమెకు అండగా వుండి ప్రోత్సహించాడని చెప్పారు.బ్రాహ్మణ ఆధిక్యతను వారి మూల మనువాద వర్ణాశ్రమ ధర్మాలను తీవ్రంగా వ్యతిరేకించిన వాడు, వ్యక్తులుగా బ్రాహ్మణులను ద్వేషించని వాడు, తాను ప్రారంభించిన సత్యశోధక్ సమాజానికి మొదటి విరాళాన్నిబ్రాహ్మణ స్నేహితుడి ద్వారా పొందాడని చెప్పారు. మోసగించబడిన ఒక బ్రాహ్మణ స్త్రీకి తమ ఇంట్లో రక్షణ ఇచ్చి, పురుడు పోయించి ఆ బిడ్డను తమ కొడుకుగా యశ్వంత్ అని పేరు పెట్టి పెంచి పెద్ద చేశారని చెప్పారు తనను చంపటానికి వచ్చిన అగ్రవర్ణాలు పంపిన బడుగు వర్గాల నిరుపేద గుండాలకుఆకలి తీర్చి, తన బోధనలతో అంగులీ మాలుడిని బుద్ధుడు సన్మార్గుడిగా మార్చినట్లు మార్చి తన అనుచరులుగా చేసుకున్న మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ తన ప్రాణ సమాన ముగ్గురు గురువులలో ఒకడుగా ప్రకటించాడన్నారు కార్మికుల పనిగంటల తగ్గింపు కోసం మహారాష్ట్రంలో వేలాది కార్మికులతో సమ్మె పోరాటాలు నడిపిన లోఖాండే ప్రియ అనుచరుడుగా కలవాడన్నారు వేలాది ప్రజల మధ్య బొంబాయి మహా నగరంలో ప్రజల చేత " మహాత్మ". అని బిరుదు పొందిన భారత దేశ మొదటి మహాత్ముడన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్ పులిపాక నాగరాజు వాసం దుర్గారావు.అల్లి శ్రీనివాస్ రెడ్డి. సీతారాం నాయక్. హేమ నాయక్ గాడి పెల్లి వెంకన్న అల్వాల ఆనంద్ లంక రమేష్ చేపూరి గణేష్ ప్రభుత్వ టీచర్లు ఝాన్సీ రాణి. ప్రతిభ జక్కుల విష్ణు నితిన్ గణేష్ రవి కిషోర్ వెంకటేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాడిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 28.**



అస్పృశ్యత నివారణకు ఉద్యమాలు చేసిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని జీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కల వెంకన్న అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా యూనిట్ ఆద్వర్యం లో జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వవర్ధంతి నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆయన మాట్లాడు తూ(భారతదేశంలో అస్పృశ్యత అంట రానితనానికి వ్యతిరేకంగా పోరాడి, అణచివేయబడ్డ వర్గాలకు చదువు చెప్పిన మహాత్ముడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. అదేవిధంగా సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి మహిళలకు విద్యను అందించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయుడు అని తెలిపారు. కుల వివక్షత,అంటరానితనం, బ్రాహ్మణి జంపై పోరాడి మహిళలకు మొట్టమొదటిసారిగా విద్యనందించిన ఘనత వారికే దక్కుతుందని ఆయన తెలిపారు. సతీష్ సాగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి భర్త చనిపోయిన మహిళలకు విద్యను అందించి ఎంతోమందికి ఆదర్శప్రాయుడని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి బహుజన ఉద్యమ నాయకులు గొప్ప గొప్ప సంఘసంస్కర్త, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి గురువుగా పేరుపొందిన మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో బహుజనులందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి దార ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, కోశాధికారి తప్పెట్ల చాణక్య, అసెంబ్లీ ఇంచార్జీ గూగులోత్ నరేష్ నాయక్, దార్ల రమేష్, బొడ్డుపెల్లి వీరాస్వామి పాల్గొన్నారు.

## రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలి

**...కేంద్ర సివిల్ ఏవియేషన్ మినిస్టర్ రామ్మోహన్ నాయుడుని కలిసిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 28 అక్షరం న్యూస్**

రామగుండం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు చేయాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు న కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆయన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు వివరించారు.రామగుండం ప్రాంతం లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు ద్వారా ఈ పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందిరామగుండం ఏరియాలో కొత్తగా ఇండస్ట్రీస్ రావడానికి అవకాశం ఉంది త ద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి ఇప్పటికే రామగుండం లో ఎన్టీపీసీ, బసంత్ నగర్, కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ,ఆర్ ఎఫ్ సి ఎల్, గోదావరిఖనిలో సింగరేణి కోల్ మైన్స్ తొంపాటు అనేక సహజ,మానవ వనరులు అందుబాటులో ఉన్నాయిఎయిర్ పోర్ట్ ఏర్పాటు తో వీటికి సంబంధించిన కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయి రామగుండంలో ఉత్తర దక్షిణ రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది ప్రజలు స్థిరపడ్డారు.. వ్యాపారం వాణిజ్యం ఉన్నత చదువుల కోసం మెరుగైన రవాణా వ్యవస్థను కోరుకుంటున్నారు అని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## రైతును రాజుగా చేయడమే ప్రభుత్వదేహం



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 28.**

రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ దేహమని మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. గురువారం జిల్లాలోని కురవి మండలంలోని రాజులు గ్రామంలో పి ఎస్ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, సొసైటీ అధికారులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ బండి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రమ్, మార్కెట్ డైరెక్టర్ బండి రమేష్, సొసైటీ డైరెక్టర్లు భూక్యా వీరన్న, మొగిలిచెర్ల నాగేశ్వర్ రావు, చల్ల గుండ్ల సత్యమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బందేల సంజీవ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అంబటి విష్ణు వర్ధన్, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు బసనబోయిన వెంకన్న,యూత్ అధ్యక్షుడు కొక్కు వెంకటేష్, తోట లాలయ్య,కురుమ దామోదర్, బస్వ కొమరయ్య, సూరం మల్లా రెడ్డి, బస్వ రమేష్, ఏడేల్లి భిక్షపతి, గుంటుక వెంకటేశం, పాశం రామ్ రెడ్డి, బందేలా వెంకట్ రెడ్డి, బసన బోయిన వరదయ్య, ఈడిగపల్లి కనకయ్య, బానోత్ దేవేందర్, గుద్దేటి వీరారెడ్డి, చిలివేరూ శ్రీను, సంకు అంజయ్య, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయానికి 50 లక్షల నిధులు మంజూరు



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, నవంబర్ 28 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలమై వర్షాకాలంలో వర్షపు నీరు కార్యాలయంలోనికి చేరి వారి యొక్క విధులకు ఎన్నో సంవత్సరాల నుండి ఆటంకం కలిగిస్తున్నప్పటికీ గత ప్రభుత్వంలో పలుమార్లు విన్నవించిన పోవడంతో తాజాగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్థానిక కాంగ్రెస్ మండల నాయకులు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రస్తుత ఎమ్మెల్యే విజయ రమణరావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను పంపించి 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసే నూతన తాసిల్దార్ కార్యాలయ భవనానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు మంజూరు చేయడానికి కృషి చేసినటువంటి ఎమ్మెల్యే విజయ రమణ రావు కు మండల కాంగ్రెస్ నాయకులతో పాటు తెలపడం జరిగింది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), నవంబరు 28, అక్షరం న్యూస్.**

ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకాష్ రావు మాట్లాడుతూ ఈ నెల 28,29,30 తేదీలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చలో మహబూబ్ నగర్, వ్యవసాయ ప్రదర్శనలు, బహిరంగ సభ తో రైతు పండుగలు జరుపు కుంటున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఏక కాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతన్నల కుటుంబాలలో సంతోషాలు వెల్లి విరుస్తూన్నాయని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ విధానాలను పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తి తీసుకు రావాలని రైతులను కోరారు. ఇప్పటి వరకు సి.సి.ఐ ద్వారా 7,139 క్వింటాళ్ల పత్తి కొనుగోళ్ళు చేసి రూ.లు 5,36.92,419/- పత్తి రైతులకు చెల్లింపులు జరిపినట్లు తెలిపారు. సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో 34 కేంద్రాల్లో, ఐకెపి ఆధ్వర్యంలో 11 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, సనాతకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వందల రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. 2024-25 సం. నాకు గాను మార్కెట్ కమిటీ ఆదాయం 2కోట్ల 80 లక్షలను ప్రభుత్వం నిర్ణయించిందని, నవంబర్ 2024 వరకు కోటి 70 లక్షల ఆదాయం వచ్చిందని అన్నారు. మండలంలోని రైతులు చలో మహబూబ్ నగర్ కు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎన్. మనోహర్, తదితరులు పాల్గొన్నారు

## వర్ణ వివక్షతను రూపుమాపేందుకు కృషి చేసిన నేత పూలే



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 28.**

వర్ణ వివక్షతను రూపుమాపేందుకు కృషి చసిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని భారాస పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ కవిత మాలోత్ క్యాంప్ కార్యాలయంలో పూలే వర్ధంతిని ఘన నిర్వహించారు.కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వర రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న,బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి,బాణోత్ రవి కుమార్ రెడ్డి,పర్కాల శ్రీనివాస్ రెడ్డి,నాయిని రంజిత్,ఎర్రబెల్లి మాధవి,కత్తెరసాల విద్యాసాగర్,మంగళంపల్లి శ్రీనివాస్,మంగళంపల్లి కన్నా,గూగుల రాజుబొడ లక్ష్మణ్ నాయక్,పొన్నాల యుగేందర్ అసిఫ్ అలీ తదితరులు పాల్గొనట్లు.

## మాల సింహగర్జన విజయవంతం చేద్దాం.......
## రండి కదలి రండి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జనకు గ్రామాల నుండి లక్షలాదిమందిగా తరలిరావాలని మాలలను దోషులుగా చిత్రీకరిస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి మాలలంతా ఒకే వేదిక మీద ఐక్యతగా ఉండాలని మన భావి తరాలకు నష్టం జరగకుండా ఉండేలా 30% రిజర్వేషన్ కోసం పోరాడాలని రిజర్వేషన్ ఎత్తేసే కుట్ర జరుగుతున్న మనవాదులకు బుద్ధి చెప్పాలని అంతా ఒకే తాటి మీద ఉండి యువకులు మహిళలు మేధావులు ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ ఒక దీక్షలాగా పనిచేయాలని దేవి లక్ష్మీ నరసయ్య పిలుపునిచ్చారు. గురువారం కన్నాల మాల సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బుట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. తొగరి తిరుపతి. బుట్టి మీనయ్య.. బుట్టి కృష్ణ ప్రసాద్.. సంబో జి కుమార్.. బుట్టి సాంబశివ మూర్తి.. బుట్టి దామోదర్. బుట్టి కమలాకర్.. శ్రీనివాస్. కనకయ్య. తదితరులు పాల్గొన్నారు..

## మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 28 అక్షరం న్యూస్:**

సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారికోసం గుర్తించబడిన హోదాలలో పనిచేస్తూ, పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి అన్నారు.రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గనిలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు గురువారం నాడు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి, ఆ హోదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు.ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 10 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు. దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనంతో పాటు, భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, సంక్షేమాధికారి బి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే ఆన్లైన్ డేటా నమోదులో పొరపాట్లకు తావివ్వకండి.

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**

**ఆన్లైన్ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలి.**



**నాగర్ కర్నూల్ /తెలకపల్లి /నవంబర్ 28(అక్షరం న్యూస్ )**

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీ ని ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం తెలకపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా కుటుంబ వివరాలను ఎంట్రీ చేయాలని సూచించారు. తెలకపల్లి మండలంలో 14,891 కుటుంబాలకు నిర్వహించిన సర్వే పత్రాలలో, ప్రతిరోజు 1500 సర్వే పత్రాలను ఆన్లైన్ నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు కలెక్టర్కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు.సర్వే డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో తాహసిల్దార్ లకు సూచించారు.తెలకపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే కు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో చాలా జాగ్రతగా బాక్స్ లో భద్రపరిచిన వాటిని కలెక్టర్ పరిశీలించారు.డేటా ఎంట్రీ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఎంపీడీవోను ఆదేశించారు కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకిర్ అలీ, తెలకపల్లి ఎంపీడీఓ శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పై స్ట్రక్చర్ సమావేశంలో కుదిరిన ఏకాభిప్రాయం గుర్తింపు సంఘం ఏఐటియుసి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



కొత్తగూడెం లో సుదీర్ఘకాలం తర్వాత గురువారం జరిగిన 50వ స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యానికి మరియు ఏఐటియుసి (గుర్తింపు సంఘం)మధ్య జరిగిన అంశాల మీద ఏకాభిప్రాయం కుదిరింది.

1.మైనింగ్ స్టాప్ సూపర్వైజర్స్ ట్రేడ్స్ మెన్ ఈపి ఆపరేటర్లకు మెడికల్ అన్ ఫిట్ అయితే వారికి షూటబుల్ ఎంప్లాయిమెంట్ మీద చర్చించడం జరిగింది.ఇందులో మైనింగ్ టెక్నికల్ సూపర్వైజర్లకు మెడికల్ అన్ఫిట్ అయితే సూటబుల్ ఎంప్లాయ్మెంట్ ఇవ్వడానికి అంగీకారం కుదిరింది.
ట్రేడ్స్ మేన్ లకు మరియు ఈపీ ఆపరేటర్లకు చైర్మన్ తో జరిగే వచ్చే సమావేశంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

2. డిస్మిస్ అయిన జేఎంఇటి లను అందర్నీ తిరిగి జేఎంఇటి లుగా తీసుకోవడానికి అంగీకరించారు. మిగతా డిస్మిస్ అయిన వారిని కమిటీ వేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

3. ప్రైవేట్ వారితో నడిపిస్తున్న క్యాంటీన్లను కంపెనీ నడపడానికి అంగీకరించారు. క్వాలిటీ/ క్వాంటిటీ పెంచడానికి మరియు కాంట్రాక్టు కార్మికులకు కూడా సదుపాయము కల్పించడానికి ఒప్పుకున్నారు.

4. ఈ.పీ ఆపరేటర్లు డి టూ సి, సి టూ బి ఖాళీలతో నిమిత్తం లేకుండా టైం బౌండ్ ప్రమోషన్లు ఇవ్వడానికి అంగీకరించారు.

5. మెరిట్ స్కాలర్షిప్ లను గతంలో 2000 ర్యాంక్ ఉంటే, దీనిని ఎనిమిది వేల ర్యాంకు వరకు ఇవ్వడానికి ఒప్పుకున్నారు.

6. ఎస్ .ఆర్.పి.ఓ.సి మరియు సి.ఎస్.పి లను సపరేట్ చేసి ఇన్సెంటివ్ ఇవ్వడానికి అంగీకరించారు.

7. వేజ్ బోర్డు లో లేని 11 రకాల అలవెన్స్ లను పెంచుటకు అంగీకరించారు.

8. కొత్త ఇన్సెంటివ్ ను కమిటీ వేసి పరిష్కరించడానికి అంగీకరించారు.

9. ఎన్-1 తీసివేయడానికి ఆడిటు బోర్డులో ఆమోదం తీసుకొని అమలు చేయడానికి అంగీకరించారు.

10. మారు పేర్లు,విజిలెన్స్ కేసులు, మరియు పెండింగ్ డిపెండెంట్ కేసులు వచ్చేనెల జరిగే సి అండ్ ఎం డి సమావేశంలో చర్చించి పరిష్కరించడానికి అంగీకరించారు.

11. ట్రేడ్స్ మెన్లకు జ్యురిడిక్షన్ అమలు చేయడానికి సర్క్యులర్ ఇస్తారు. హెల్పర్ల విషయంలో డిసెంబర్ లో చైర్మన్ గారితో జరిగే సమావేశంలో నిర్ణయిస్తారు.

12. క్యాడర్ స్కీములను మూడు నెలల్లో పరిష్కరించడానికి అంగీకరించారు.

13. డిసెంబర్ నుండి మార్చి వరకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యూనియన్ డిమాండ్ మేరకు యాజమాన్యం అంగీకరించింది.

ఈ స్ట్రక్చర్ సమావేశంలో వి. సీతారామయ్య, అధ్యక్షులు, కొరిమి రాజ్ కుమార్, ప్రధానకార్యదర్శి, స్ట్రక్చర్ కమిటీ సభ్యులు మిరియాల రంగయ్య, కె. సారయ్య, కె వీరబద్రయ్య, వై వి రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, వంగ వెంకట్, రామ్ గోపాల్, అక్బర్ అలీ లు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఈఎస్ఐ అమలు చేయాలి

**-ఏఐటియుసి రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య...**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/నవంబర్28/అక్షరం న్యూస్ :**

సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే ఈఎస్ఐ అమలకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని హెడ్ ఆఫీస్, మెయిన్ హాస్పిటల్, బంగ్లోస్ వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ గతంలో కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సౌకర్యం కల్పించడానికి ఈఎస్ఐ ను అమలు చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని దానికి సంబంధించిన చర్యలు చేపట్టినప్పటికీ చాలా జాప్యం జరుగుతుందని విమర్శించారు. తక్షణమే ఈఎస్ఐ కి సంబందించిన వాటాను తక్షణమే యాజమాన్యం చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను సభ్యులను చేయాలని డిమాండ్ చేశారు. గోదావరిఖనిలో, కొత్తగూడెంలో ఈఎస్ఐ హాస్పిటల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. అనేక దఫాలుగా ఈఎస్ఐ కు సంబంధించిన అధికారులు, సింగరేణి అధికారులు కాంట్రాక్ట్ కార్మికుల వద్ద నుండి అభిప్రాయ సేకరణ చేసి చాలా రోజులు అవుతుందని తక్షణమే ఈఎస్ఐ అమలకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ ద్వారా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం చంద్రశేఖర్, శంకర్, కళావతి, పద్మ ,లక్ష్మి, రంజిత్, చుక్కయ్య, రాజు, ఆదిలక్ష్మి, సుజాత, మణెమ్మ, విజయ్,వెంకన్న, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు పూలే

**-మహాత్మా పూలే ఆలోచనా విధానంలో యువత నడవాలి...-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్..**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/ నవంబర్28/అక్షరం న్యూస్ :**



కొత్తగూడెం ఆదర్శప్రాయుడు పూలే అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గురువారం బీఎస్పీ జిల్లా కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యెర్రా కామేష్ హాజరై మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిభాపూలే మహారాష్ట్రలోని పూణేలో 11 ఏప్రిల్ 1827న మాలి కులంలో జన్మించిన సంఘసంస్కర్త అని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధరణకు కృషి చేశారని దిగువ కులాల ప్రజలు సమాన హక్కులు పొందుటకు సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి పనిచేసే ఈసంఘంలో అన్ని మతాల, అన్ని కులాల ప్రజలను చేర్చారని, విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, పూలే భార్య అయిన సావిత్రిభాయి పూలేకు విద్యను బోధించి ఇద్దరు కలిసి మహిళలకు, తక్కువ కులాల ప్రజలకు విద్యను అందించారని అన్నారు. 1853లో వితంతు మహిళలు, అనాధ శిశువుల కోసం సేవాసదనం స్థాపించారాన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించి దేశంలో బాలికల కోసం 1848లో పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి గురువని అన్నారు. థామస్ రచించిన మానవహక్కులు పుస్తకం ఆయనను ఎంతో ప్రభావితం చేసిందని, మూఢనమ్మకాలు, లింగ వివక్ష, సతీసహగమనం వంటి ఎన్నోదురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని,1869లో "పౌరోహిత్యం యొక్క బండారం' ',1873లో "గులాం గిరి" వంటి గ్రంథాలు రచించారని,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించారని నేటి యువత పూలే రచనలు చదవి వారి ఆలోచనా విధానంలో నడవాలని అన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు వీరు నాయక్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జెట్టి ఆనందరావు,బంటు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన బ్రీత్ అనలైజర్ ను ఉపయోగించాలి

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 28.**



నాణ్యమైన బ్రీత్ అనలైజర్ ను ఉపయోగించి తమ న్యాయం చేయాలని కాంటాక్ట్ ఆర్టీసీ ఉద్యోగులు కోరారు.ఆర్టీసీ కాంటాక్ట్ ఉద్యోగులు బ్రీత్ ఎనలైజర్ సమాచారాన్ని ఆర్టీసీ యాజమాన్యానికి ఇవ్వకపోవడంతో వారిని విధుల నచి తొలగించారు. దీనితో గురువారం కాంట్రాక్టు ఆర్టీసీ ఉద్యోగులు తమ నిరసనను తెలియజేశారు. తాజాగా బుధవారం నాడు స్వామి మాలధారణ వేసుకున్నా డ్రైవర్ విధులకు హాజరు అయ్యే క్రమంలో ఆ స్వామికి బ్రీత్ అనలైజర్ లో తప్పుడు సమాచారం ఇవ్వడంతో కాంట్రాక్టు ఉద్యోగులు సర్వీసులు నిలిపి ఆర్టీసీ బస్టాండ్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం సరైన బ్రీత్ అనలైజర్ లు వాడి ఎవ్వరికీ ఇబ్బంది కలిగించకుండా చూడాలని కాంట్రాక్టు ఉద్యోగులు సంఘం నాయకులు తెలిపారు. అలాగే బ్రీత్ అనలైజ్ఏర్ తప్పుడు సమాచారం వలన సర్వీసు నుండి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు...

# అణగారిన ప్రజలకు అండగా నిలిచిన నేత పూలే



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 28.**

అణగారిన ప్రజలకు అండగా నిలిచిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని వక్తలు కొనియాడారు. మా అసోసియేషన్, పాస్, ఏ బి ఎస్ ఎఫ్, దళిత, గిరిజన, బలహీన వర్గాల, మైనారిటీ సంఘంల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి సందర్భంగా రాజకీయ సామాజిక ఉద్యమకారులు ఘన నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని మహాత్మా పూలే జంక్షన్ ఇల్లందు బైపాస్ రోడ్ నందు ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి మా అసోసియేషన్ అధ్యక్షులు పాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు పురపాలక సంఘ చైర్మన్ వైద్యుల పాల్వాయి రామ్మోహన్ రెడ్డి , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ సంజీవ రావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, %బాజ,ాు,దీజ%, మైనారిటీ విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగేందర్, మార్నేని రఘు, టూ వీలర్ బైక్ మెకానిక్ సంఘం జిల్లా అధ్యక్షులు మండ విక్రమ్ గౌడ్, తులసి గిఫ్ట్ సెంటర్ పరందామయ్య, తెలబోయిన లక్ష్మయ్య, మా అసోసియేషన్ కార్యదర్శి మందుల రఘు, %బా×జ% ఏజెంట్ తీగల రాజేందర్, వడ్డెర సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంపంగి రాంచంద్రు, వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, మామిండ్ల నర్సింహా రావు తదితరులు హాజరై మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం మా అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలలో ఎల్లప్పుడూ పాల్గొనే ప్రముఖ న్యాయవాది చుక్కల ఉదయ్ చందర్, జమాండ్లపల్లి గ్రామానికి చెందిన బీసీ నాయకులు అక్కెనపల్లి యాకయ్య ఇటీవల పరమపదించగా వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అతిథులు మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ని ఉద్దేశించి మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు బలహీనవర్గాల ప్రజలకు తాను అండగా నిలిచాడు. అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించారని అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను స్థాపించారని స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడని భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాడని అతను ఎవరో కాదు జ్యోతిరావుపూలే అని ఈ మహాత్ముడు శారీరకంగా అందరికీ దూరమై నేటికి 134 ఏళ్లు అయిన సందర్భంగా ఆయన జీవిత చరిత్రను గురించి ఈతరం యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడైన జ్యోతీరావ్ గోవిందరావ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని వ్యవసాయ కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడని ఈ?యన ఏడాదిలోపే పూలే తల్లి మరణించిందని ఆయన తండ్రి గోవిందరావు కూరగాయలు అమ్మి వారి కుటుంబాన్ని పోషించేవాడని కాలక్రమేణా భారతదేశంలో పీష్వా పరిపాలన ప్రారంభం అయిందని దీంతో ఆ కాలంలో కూరగాయల వ్యాపారం మానేసి పూల వ్యాపారం మొదలు పెట్టాడు పూలే తండ్రి అలా పూల వ్యాపారం చేస్తూ ఉండడం వలన వారి ఇంటి పేరు పూలే గా మారిందని 7 సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో చేరి తన ప్రాథమిక విద్యభ్యాసాన్ని ప్రారంభించాడని కొన్ని రోజులకు చదువును మానేసి తన తండ్రికి వ్యవసాయంలో సాయం చూస్తూ ఉండేవాడని పనులు ముగించుకుని రాత్రి పూట లాంతరు ముందు కూర్చుని చదువుకునేవారు పూలే అది గమనించిన ఒక ముస్లిం టీచర్, మరో క్రైస్తవ పెద్ద మనిషి పూలే తండ్రితో మాట్లాడి తన చదువును తిరిగి కొనసాగించేలా ఒప్పించారని 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించారని తన చదువును కొనసాగిస్తున్న సమయంలోనే అంటే పూలే 13వ ఏట 9ఏళ్ల సావిత్రి బాయితో వివాహం జరిపించారని తన చదువులు పూర్తి చేసుకున్న అనంతరం పూల వ్యాపారం చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవారని 1848లో జరిగిన ఒక సంఘటన పూలేని గాయపర్చిందని దీంతో పూలే అప్పటి నుంచి వివక్షపై పోరాడాలని నిశ్చయించుకున్నాడని దాంతోపాటు సమాజంలో స్త్రీలు విద్యావంతులు కావాలనే నిర్ణయానికొచ్చాడని తన భార్య సావిత్రిబాయి పూలేని పాఠశాలకు పంపించాడని 1948లో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించాడని ఆయన స్థాపించిన పాఠశాలలో అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించాడని అతను తక్కువ కులానికి చెందినవారు కావడంతో ఆ పాఠశాలలో విద్యను బోధించడానికి ఎవరూ ముందుకు రాలేదని దాంతో తన భార్య సావిత్రి బాయి పూలే ని ఆ పాఠశాలకు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నియమించాడని పాఠశాలను నడిపించడానికి ఎన్ని ఇబ్బందులు వచ్చిన కాస్తకూడా వెనక్కి తగ్గకుండా పాఠశాలను నడిపించాడని క్రమంగా పాఠశాలకు ఆదరణ పెరగడంతో 1851-52లో మరో రెండు పాఠశాలలను ప్రారంభించారని ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగేవని చిన్న పిల్లలని ముసలివారికిచ్చి పెళ్ళి చేయడం వల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారని దీంతో వితంతు వివాహాలను చేయాలని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాడని 1853 లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడని అంతేకాక వింతంతువుగా మారిన గర్భిణీ స్త్రీల కోసం 1864లో "బాలహత్య ప్రధిబంధక్ గృహ" స్థాపించాడని 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి పూలే దత్తత తీసుకున్నాడని 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడని 1871 సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడని 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రైతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడని సమాజానికి ఇన్ని మంచి మంచిపనులను చేసిన ఆయన దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ 1890 నవంబరు 28న తన తుది శ్వాస విడిచాడని ఆ మహనీయుల స్ఫూర్తితో వారిని స్మరించుకుంటూ ముందుకు సాగుదాం అని వారి ఆశయ సాధనలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# బాలికల హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ -డిపిఓ



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 28(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లోని బాలికల హాస్టల్ ను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వంటగదిని, విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని వండించాలని వంట మనిషికి సూచించారు. అనంతరం ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్ చేసే ప్రక్రియను పరిశీలించారు. సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. ఇందులో ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ ఉన్నారు.

## రామగుండం బీజేపీ ఇంచార్జి సంధ్యారాణి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు సమీక్ష... ప్రతి ఇంటికి బిజెపి కార్యకర్త ఉండాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు గురువారం ఎన్టీపీసీ లోని హొటల్ శ్రీ మయి గ్రాండ్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి , జిల్లా సభ్యత్వ ప్రభారి ఆర్మూళ్ళ పొచన్న , జిల్లా సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు ప్రాముఖ్యత గురించి ముఖ్య అతిథులు వివరించడం జరిగింది...జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఉత్సాహవంతమైన ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయి అన్నారు. ఈ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయడం ద్వారా పార్టీ బలాన్ని పెంపొందించుకోవడం జరిగిందన్నారు..

ప్రతి గ్రామం, పట్టణంలో సభ్యత్వం చేరికను మరింత వేగవంతం చేయాలని, బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు బలమైన కార్యకర్తల నెట్వర్క్‌ను రూపొందించడంలో ఈ కార్యక్రమం కీలకంగా ఉండబోతుందని అన్నారు. ప్రతి మండలం, నియోజకవర్గంలో సభ్యత్వ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించుకోవడం జరిగిందన్నారు..కందుల సంధ్యారాణి గారు మాట్లాడుతూ, "మనం కలిసికట్టుగా పని చేస్తే బీజేపీ విజయాన్ని ఈ ప్రాంతంలో కూడా చాటిచెప్పగలమనే నమ్మకం ఉంది అన్నారు. ఈ సభ్యత్వ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ పార్టీలో భాగస్వామ్యాన్ని అందించడమే మా ఉద్దేశ్యం," అని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్,జనగామ భూమయ్య,బాణాల స్వామి,మామిడాల శ్రీనివాస్,కొండపర్తి సంజీవ్, అందె రాజ్ కుమార్ చారి,మచ్చ విశ్వాస్,సిలివేరు అంజి,ఈదునూరినర్సింగ్,మాడ ప్రభాకర్ రెడ్డి,జక్కుల ప్రవీణ్,జక్కన బాలు,కందుల సత్యయ్య,కందుల సంతోష్,కుర్ర రాజేందర్,గోపు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతిలో మండల స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి విశ్వభారతి హైస్కూల్లో గురువారం గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు జరిగాయి . ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి లోని విశ్వభారతి,సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ,నవోదయ హై స్కూల్ ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ,సాయి విద్యాలయ తదితర పాఠశాల విద్యార్థులు 50 మందిపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతా ప్రచార సమితి తరపున వేపూరి రాములు గౌడ్ ,సత్యనారాయణ ,లక్ష్మణ్ ,స్వామి పాల్గొన్నారు. విశ్వ భారతి విద్యాసంస్థల అధినేతబంధారపు యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను పట్టించగా కింద తెలిపిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపీక కావడం జరిగింది. అందులోహై స్కూల్ స్థాయిలో జస్వంత్ ,నిక్షిప్త, మేఘన ,ప్రాథమిక స్థాయిలో వివేష్ ,అక్షర నితిక్ ,మాధ్యమిక స్థాయిలో శిశు స్థాయిస్థాయిలో ఆధ్య, పూనం ,మనస్విని వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు ఈ సందర్భంగా విశ్వ భారతి విద్యాసంస్థల అధినేత బంధారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ఈ భగవద్గీత పట్టణ కార్యక్రమాలు సందర్భంగా చిన్ననాటి నుండి విద్యార్థులకు భగవద్గీత మీద ఒక అభిప్రాయము దైవ చింతన, ఒక మంచి ఆలోచన మన సంస్కృతి సాంప్రదాయము తెలియజేసినట్లు అవుతుంది అని తెలిపారు

## సీఎం సభాస్థలిని పరిశీలించిన ఎసిపి గజ్జి కృష్ణ



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న కాళీ ప్లాట్ల స్థలంలో డిసెంబర్ 4న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ స్థలాన్ని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ గురువారం సాయంత్రం పరిశీలించారు. ఉద్యోగార్దులకు నియామక పత్రాలు సమర్పించేందుకు ఏర్పాటు చేస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సభకు అనువైన స్థలాన్ని ఎంచుకొని అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సభ సజావుగా సాగేందుకు అవసరమైన వసతులతో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ తన సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట రమేశ్ యాదవ్ సీఎం సభకు అవసరమైన సహకారాన్ని అందించాలని ఎసిపి కోరారు. అందుకు అనుగుణంగా పెగడ రమేష్ సభా స్థలంలో ఉంటూ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లకు సహకారాన్ని అందిస్తున్నారు.

## దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే

### రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మా పూలే కార్యాచరణ మహెూన్నతమైనదని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. స్దానిక రాజేష్ దియేటర్ సమీపంలోనీ పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చందర్ పూల మాల వేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహనీయులు పూలే గారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పొరేటర్ బాదె అంజలి నాయకులు అచ్చే వేణు బోడ్డుపల్లి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి మెడి సదానందం సట్టు శ్రీనివాస్ నీరటి శ్రీనివాస్ తిమ్మెతి ధర్మాజీ కృష్ణ ఆర్శనపల్లి శ్రీనివాస్ ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మందుబాబులకు జైలు శిక్ష హడలెత్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

### పట్టుబడిన 14 మంది 11400 రూపాయల జరిమానా

### జైలుశిక్ష ఖరారు చేసిన న్యాయమూర్తి ఎన్ మంజుల




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు మందుబాబులపై కొరడా ఝులిపిస్తున్నారు ప్రతినిత్యం బ్రీత్ అనలైజర్ల ద్వారా తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మందుబాబులను అదుపులోకి తీసుకుంటున్నారు న్యాయమూర్తి మంజుల ఎదుట హాజరు పరుస్తుండగా జరిమానాలతో పాటు జైలు శిక్ష సామాజిక సేవలో భాగంగా క్లీనింగ్ పనులు ట్రాఫిక్ నిధులు శిక్షగా విధిస్తున్నారు తాజాగా గురువారం 14 మంది మందుబాబులను ట్రాఫిక్ పోలీసులు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా 11,400 రూపాయల జరిమానా విధించడంతోపాటు ముగ్గురికి జైలు శిక్ష ఖరారు చేశారు సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన ఈరెల్లి సతీష్ కు 3 రోజులు, మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన మొగుళ్ల సంతోష్ కు 2 రోజులు పెద్దపల్లి పట్టణం ఉదయ్ నగర్ కు చెందిన ఎలుకపల్లి సతీష్ కు 2 రోజుల శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రతినిత్యం తనిఖీలు నిర్వహిస్తామని మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ హెచ్చరించారు

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 28(అక్షరం న్యూస్):**

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను వంగర ఎస్సై దివ్య పట్టుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు బుధవారం రాత్రి పట్టుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. కరీంనగర్ జిల్లా సరిహద్దు కాట్రపల్లి నుండి భీమదేవరపల్లి మండలానికి అనుమతులు లేకుండా ఇసుక రవాణా జరుగుతుంది. టీఎస్ 03 యుసి 4002 రిజిస్ట్రేషన్ నంబర్ గల ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. పక్క సమాచారంతో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు వంగర ఎస్ఐ దివ్య తెలిపారు.

## అనార్దులకు తమ వంతుగా సహాయసహకారాలు అందించాలి

### రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సమాజంలోని అనార్దులకు తమ వంతుగా సహాయసహకారాలు అందించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గురువారం స్వర్గీయ కోరుకంటి విజయ వర్దంతి సందర్భంగా స్దానిక పొచమ్మ దేవాలయం ఆవరణలో శ్రీధర్మశాస్త్ర అన్నదాన వెదిక ద్వారా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నదానం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పెదవారికి అకలితో ఉన్నవారికి అదుకోవలన్నారు.

ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పొరేటర్ బాదె అంజలి కవిత సరోజిని నాయకులు అచ్చే వేణు బోడ్డుపల్లి శ్రీనివాస్ కౌటం బాబు నారాయణదాసు మారుతి మెడి సదానందం సట్టు శ్రీనివాస్ నీరటి శ్రీనివాస్ తిమ్మెతి ధర్మాజీ కృష్ణ ఆర్శనపల్లి శ్రీనివాస్ ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు



మహబూబాబాద్, బ్యూరో అక్షరం నవంబర్.28

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పరిపాలన విజయోత్సవాలు జిల్లా కేంద్రంలో జరిగాయి.గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరా నగర్ లోని గిరిజన భవన్ ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథి గా పాల్గొని జిల్లా స్థానిక,రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మ చారి, పురపాలక సంఘ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రొఫెసర్ ఆలేఖ్య పంజాల చైర్పసన్ తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆద్వర్యంలోని బృందం ప్రభుత్వ వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సి.పి.ఓ సుబ్బారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బి.సి.డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి,మునిసిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా అధికారి విజయ, మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, ఎన్. జి.ఓ అధ్యక్షులు రఫీక్, టి.ఎన్. జి.ఓ అధ్యక్షులు వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలి :

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/నవంబర్28/అక్షరం న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు విద్యా చందన తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తాసిల్దార్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూములు , ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థల గుర్తింపు తదితర అంశాలపై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. దానికిగాను ఆసక్తిగల మరియు ఉత్సాహవంతులైన యువతి మరియు యువకుల ను డేటా ఎంట్రీ చేయడానికి నియమించు కోవాలన్నారు. తాసిల్దార్లు తమ పరిధిలోని పాఠశాలలు , కళాశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లను ఉపయోగించుకోవాలన్నారు. కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, కరకగూడెం, చర్ల మండలాల్లోడేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, ఎంట్రీ ఆపరేటర్లు డేటా ఎంట్రీ చేయనప్పుడు అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లుఎంత సమయం పని చేశారు, ఎన్ని దరఖాస్తులు ఎంట్రీ చేశారు అన్న పూర్తి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. చంద్రుగొండ, ములకలపల్లి మరియు ఇల్లందు మండలలో భూ సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని, తాసిల్దారులు తమ పరిధిలో ఏ ప్రాంతాల్లో ఎక్కువగా సెల్ ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై నివేదికలు అందించాలని ఆదేశించారు. ఇల్లందు మండలం మామిడి గుండాలలో మరియు లక్ష్మీదేవి పల్లి రేగళ్లలో భూ సమస్యలపై తగిన నివేదికలు అందించాలని తాసిల్దారులను ఆదేశించారు.

జిల్లాలో పోడు పట్టాలు మంజూరు అయ్యి పాస్ పుస్తకాలు పొందని గిరిజన రైతులను ఐటీడీఏ అధికారుల సమన్వయంతో గుర్తించి, ఆ జాబితాను జిల్లా అటవీ శాఖ అధికారి సూచనలతో పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయటం ద్వారా పేద గిరిజన రైతులకు లబ్ధి చేకూరుతుందని ఆ దిశగా నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎన్ని పూర్తి అయి లబ్ధిదారులకు మంజూరు అయినప్పటికీ ధ్రువపత్రాలు జారీ చేయనవి మరియు పూర్తి అయి లబ్ధిదారుల ఎంపిక జరగని ఇళ్ల వివరాలు. ఏఏ మండలాల్లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందుబాటులో ఉన్నవి తదితర వివరాలను నివేదికలు రూపొందించాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కు సూచించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థాపనకు అనువైన ప్రదేశాలు కొత్తగూడెం మండలంలో టేకులపల్లి లో మరియు భద్రాచలం పరిధిలో దుమ్ముగూడెం లేదా చర్ల లో స్థానిక శాసనసభ్యుల సమన్వయంతో గుర్తించి తగిన నివేదికలు అందించాలని భద్రాచలం, కొత్తగూడెం ఆర్డీవో లను ఆదేశించారు. బూర్గంపాడు మండలంలో బూర్గంపాడు గ్రామంలో అంబేద్కర్ నగర్ కాలనీ వరద ప్రభావిత ప్రాంతం పునరావసం కల్పించేందుకు బూర్గంపాడు లో అనువైన ప్రదేశం గుర్తించాలని తాసిల్దారును ఆదేశించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలి :

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి....**





భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/చుంచుపల్లి/నవంబర్ 28/అక్షరం న్యూస్ :

రామవరం లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం, ఎస్సీ ఉమెన్స్ హాస్టల్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, గురువారం ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో బోనస్ జమ

- **క్వింటాకు రూ. 500 చొప్పున వేస్తున్న సర్కారు**
- **ఇప్పటికే పలువురి అకౌంట్లలోకి నగదు**
- **ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు**
- **మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీకాంత్**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 28 అక్షరం న్యూస్:

సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. ఇవాళ పలు మండలాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది.ఈ వానాకాలం సీజన్లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గతానికి భిన్నంగా దొడ్డు రకాల సాగు తగ్గి, సన్నాల సాగు అయిందని సన్నాలకు సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో వీటి సాగు గతంతో పోలిస్తే ఏకంగా 61 శాతం పెరిగిందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు.రామగిరి మండలంలోని గురువారం వరకు 144 మంది రైతులకు 78 లక్షల 14000 రూపాయలు జమ అయినట్లు వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు.ఇందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు వైట్ల జానకి రామ్ తాను కవులు చేసిన 6.5 ఎకరాల సన్న వడ్ల బోనస్ 76200 రూపాయలు బ్యాంక్ ఖాతాలో జమ అయినట్టు తెలిపారు.కురుమాల జగ్గయ్య గ్రామం కల్వచర్ల 6 ఎకరాల భూమి సాగు చేసి 160 కింటాలు దాన్యం అమ్మగా 80400 రూపాయల బోనజమ అయినది. పట్టాదారు, కౌలురైతు కల్వచర్ల గ్రామానికి చెందిన పర్వతనేని నాగేశ్వరరావు 8 ఎకరాల్లో సన్న వరి సాగు చేసి 224 క్వింటాళ్ల ధాన్యం అమ్మగా 112200 రూపాయల బోనస్ తన అకౌంట్లో జమ అయిందా అని తెలిపారు.అలాగే వరి ధాన్యాన్ని తప్పతాలు లేకుండా తీసుకువచ్చి బోనస్ తీసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీకాంత్ కోరారు.

# రఘునాథపల్లిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో...




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 28: రాష్ట్రంలో అస్తవ్యస్తంగా నెలకున్న విద్యా వ్యవస్థ తీరును నిరసిస్తూ ఎస్ఎఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో ఫుడ్ పాయిజన్ తో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో పాటు కొందరు మృతి చెందడాన్ని తీవ్రంగా ఖండిస్తు మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై ఎస్ఎఫ్ఎ ఆధ్వర్యంలో గురువారం రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విషయంలో విద్యార్థులు ఫుడ్ పాయిజనకు గురై చనిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్య వ్యవస్థపై మ ఖ్యమంత్రి రివ్యూ చేపట్టి ఇలాంటి కేసులు పునరావృతం కాకుండ సత్వర చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎఐ నాయకులు మామిడాల రమేష్, కందుకూరు వంశీ తేజ, గొడుగు రమేష్, సాయి. ఆర్య, నిషిత, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను తప్పుదోవ పట్టిస్తున్న...బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే సండ్ర ..

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో ఉన్న జిన్నింగ్ మిల్లును సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి గతంలోనే ప్రారంభించారని తెలిపారు. అది గత రెండు రోజులుగా సాంకేతిక లోపాల వల్ల జిన్నింగ్ మిల్ ఆగిపోయింది. అది రైతులకు కూడా తెలిసిన వాస్తవం. కానీ రైతు పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బిఆర్ ఎస్ మండల నాయకులు కావాలని సిసిఐ పత్తి కొనడం లేదని దృశ్యప్రచారం చేస్తున్నారు. అయినప్పటికీ నిన్న 27.11.24 బుధవారం ఉదయం వారు వెళ్లే సమయానికి జిన్నింగ్ మిల్ రన్నింగ్ లోనే ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేక బిఆర్ ఎస్ నాయకులు రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ ఎస్ బూటకపు మాటలను రైతులను నమ్మే పరిస్థితి లేదు. కావున మాజీ ఎమ్మెల్యే మరియు నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి.. లేకపోతే రైతులు తగు గుణపాఠం నేర్పుతారు ఆయన అన్నారు.

# జిల్లాలోని ప్రతి ఇంటిని ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు సందర్శించాలి

**జాతీయ కుష్టు నిర్మూలనపై అధికారులకు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు**

**కుష్టు వ్యాధి నిర్ములనకు సరైన సమయంలో వైద్యం అందించాలి డిఎం.హెచ్.ఓ : డా.భాస్కర్ నాయక్**



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ నవంబర్.28/ అక్షరం న్యూస్బీ కుష్టు వ్యాధి సోకిన వ్యక్తి ని సరైన సమయంలో వైద్యం అందింస్తే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్ నాయక్ సూచించారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో బాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులు గుర్తింపు ఉద్యమ కార్యక్రమానికి సంబంధించి పాల్వంచ లో వైద్య ఆరోగ్య శాఖలొ పనిచేస్తున్న వైద్య అధికారులకు మరియు సూపర్వైజర్స్ లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమ%శీ% ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులు గుర్తింపు ఉద్యమం డిసెంబర్ 02.12.2024 నుండి 15 వ తారీకు వరకు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి ఇంటిని ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు సందర్శించి స్పర్శలేని, మొద్దు బారిన, రాగి వర్ణంలో ఉన్నటువంటి మచ్చలు అదేవిధంగా తిమ్మిరిగా ఉండేటటువంటి మచ్చలు మరియు చర్మం పైన వెంట్రుకలు రాలిపోయి, చెమట పట్టకుండా ఉన్నటువంటి మచ్చలు ఉన్నచో అలాంటి వారిని కుష్టు వ్యాధి సోకినట్టు అనుమానం వచ్చినా , అటువంటి కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బాలాజీ నాయక్ ,డాక్టర్ మధు వరన్, డాక్టర్ స్పందన ,డాక్టర్ కళ్యాణ్ , డిప్యూటీ లెప్రసీ అధికారులు బద్రు, మోహన్ రావు ,గన్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ :

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/సుజాత నగర్/నవంబర్28/అక్షరం న్యూస్ :

సుజాతనగర్ వేపలగడ్డలోని వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రాంగణం, వంటగదులు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు తాత్కాలిక భవనంలో గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేశామని పక్కా గృహం చేపట్టాలని కలెక్టర్ కు తెలుపగా వారం రోజుల్లో గురుకుల విద్యాలయానికి బిల్డింగ్ తోపాటు కావలసిన ఇతర సదుపాయాల ప్రతిపాదనలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం సుజాతనగర్ లోని జిన్నింగ్ మిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పత్తిలో తేమశాతం, రేటు వంటి కొనుగోలు విధానాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అధికారులు సమకూరుస్తున్న వసతులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ బ్యూలారాణి, ఏవో నర్మద, రైతులు పాల్గొన్నారు...



## నేడు మండలంలో మంత్రి పొన్నం పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీడీవో వీరేశం

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 28(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో నేడు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించనున్నారు. ఉదయం 7 గంటలకు వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 7:30 గం.లకు వీరన్న గుట్ట పైకి వెళ్లే శాశ్వత మెట్ల మార్గానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కొత్తకొండలోని హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభిస్తారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో వీరేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలుగూరి రాజు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కాగా మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య పిలుపునిచ్చారు.

## తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివస్ - మాజీ ఎంపీ నామ



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

మలి దశ తెలంగాణ ఉద్యమంలో 29 నవంబర్, 2009 తెలంగాణ చరిత్రలో లిఖించదగిన రోజని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. ఆ రోజున ఉద్యమ నేతగా కేసిఆర్ చేపట్టిన "దీక్ష దివస్" ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఘనత వారిదన్నారు. తెలంగాణ ప్రజల్ని ఐక్యం చేసి ఏకతాటి మీదకు తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యమ సారథి కెసిఆర్, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి నేటితో ఉద్యమ విజయానికి పదిహేనేండ్లు పూర్తయిందన్నారు. మహాత్మ గాంధీ స్ఫూర్తితో గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు, తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## 30 న ఎన్టిపిసి స్పోర్ట్స్ కౌన్సిల్ ఎన్నికలు.. ప్రధాన కార్యదర్శి పదవికి ఇద్దరు పోటీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి రామగుండం స్పోర్ట్స్ కౌన్సిల్ ఎన్నికలు ఈనెల 30న నిర్వహిస్తున్నారు. మొత్తం ఎన్టిపిసి ఉద్యోగులు అధికారులు కలిపి 550 పైచిలుకు సభ్యులు ఉన్నారు. రహస్య బ్యాలెట్ పద్ధతిన జరిగే ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి పదవి ఇద్దరు పోటీ పడుతున్నారు ఉద్యోగి గణేష్ జాడి అధికారి నరేంద్ర కె ఆర్ సోని ఎన్నికల బరిలో నిలిచారు. జాయింట్ సెక్రెటరీ పదవి కూడా ఇద్దరు పోటీ చేస్తున్నారు పోటీ పడుతున్న వారిలో శుభం వేరే రాకేష్ కిరణ్ ఉన్నారు ఉపాధ్యక్ష పదవికి పేరాల రాజేష్ ఏకగ్రీవంగా ఐదుగురు ఆర్గనైజ్ సెక్రటరీలు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వారిలో వినోద్ కుమార్ సమ్ విత్ కుమార్ సామల్ కునాల్ తోటరామ్ చౌదరి ఆశిష్ కే సాహు దేవరత్ శ్యామ్ నారాయణ శుక్ల ఎన్నికయ్యారు కాగా ఈనెల 30న స్టేడియంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు ఎన్నికల అధికారిగా బి శ్రీరామ్ శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు కాగా ఎన్నికల్లో ప్రధానంగా పోటీ పడుతున్న గణేష్ జాడి క్రికెట్లో ఆల్ రౌండర్ తో పాటు అన్ని క్రీడల్లో ప్రావీణ ఉన్న ఆటగాడు. కాగా పోటీ అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ గుర్తులతో పాంప్లెట్లు వేసి ఉద్యోగులకు అధికారులకు అందజేస్తున్నారు ఎన్నికల్లో గెలిస్తే తమ ఏజెండా ఏంటో వివరిస్తున్నారు. గత ఏడాది నుంచి జరుగుతున్న రెండవసారి ఈ ఎన్నికల్లో పోటీ ఉత్కంఠ భరితంగా మారింది.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బిడిఎస్ విద్యార్థికి ఆర్థికసహాయం...




ఖమ్మం/ వైరా నవంబర్ 28 (అక్షరంన్యూస్) గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ అధ్వ ర్యంలో వైరా బ్రాహ్మణపల్లి కి చెందినబి డిఎస్ 4%ష్ట్ర% ఇయర్ చదువుతున్న వరుణ్ శేఖర్ కు కాలేజ్ ఫీజ్ నిమిత్తం 6000/- రూపాయలను డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థికసహాయం తో అందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి అనేది ఎంతో పవిత్ర మైనది అని ఆర్థికం గా వెనుక బడి వైద్య విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థులను దాతలు ఆదుకోవాలి అని తెలిజేశారు. ఈకార్యక్రమంలో జిఎస్ టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ప్రెసిడెంట్ శ్రీకాంత్, తోటకుర శ్రీకాంత్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, పాల్గొన్నారు.

# శివలింగం అంటే ఏమిటి.?





- **శివలింగం ఎక్కడ నుండి వచ్చింది**
- **ఓంకారం ఎలా ఉద్భవించింది..**

ఖమ్మం/వైరా నవంబర్ 28 (అక్షరంన్యూస్)

ఆకాశమేలింగం. భూమి దాని పీఠం. అది సమస్త దేవతలకు నిలయం. ఇందే అంతా లయం చెందుతుంది. అందుకే దీనిని లింగం అని అన్నారు. 'లిం' అంటే మన కంటికి కనిపించకుండా లీనమై ఉన్నదానిని, 'గం' అంటే ఒక గుర్తు రూపంలో తెలియజేస్తుంటుంది. అందుకే అది లింగమైంది. ఈ సృష్టి సమస్తం శివమయం. ఈ సమస్తం ఆయనచే సృష్టించబడింది. సృష్టికి పూర్వం ఈ సమస్త విశ్వమంతా నీటితో నిండి నిభిదృకృతమై అంతులేని మహాసముద్రం వలె ఉండేది. ఆ మహాజలం నుంచి ఓ మహా తేజస్సు ఉత్పన్నమైంది. ఆ తేజఃపుంజమే క్రమంగా ఒక రూపాన్ని సంతరించుకుంది. ఆ తేజోమయంరావవేంవర బ్రహ్మం. యంనే లింగరూపాన్నిధరించినశివుడు.

సామాన్యం గా లింగశబ్దానికి చిహ్నంలేక లక్షనం లనే అర్థాలు న్నాయి. ప్రకృతి, వికృతులు రెండూ లింగమనే సాంఖ్యద ర్శనం చెప్పింది. విగ్రహాన్ని మూర్తి అని అంటారు. మూర్తి ధ్యానా న్నిబట్టి ఆకారాలు ఉంటాయి. కానీ, లింగములో ఆకారంగానీ, రూపంగానీ, చెప్పవీలుబడదు. అదొక చిహ్నం మిత్రమే. లయనా ల్లింగముచ్యతే అని అన్నారు. అంటే, లయం ప్రళయంగావడం వల్ల లింగమని చెప్పబడుతోంది. ప్రళయాగ్నిలో సర్వమూ భస్మమై శివలింగంలో చేరుతుంది. లింగార్చనతో సర్వదేవతల పూజ జరుగునని లింగపురాణం చెబుతుంది. స్వామి సర్వవ్యాపి కనుక ఆయనకు ఆకారం ఉండదు. తాను ఇత రులకు దర్శనమివ్వాలనుకున్నప్పుడు అంబతో కలిసి (సాంబ) దర్శనమిస్తుంటాడు. ఆ స్వామి రూపంలేని స్థితి నుంచి సాంబ మూర్తిగా దర్శనమివ్వడానికి మధ్యలో మరొక రూపం ఉంది. దానినే అరూపమని అంటారు. అదేశివలింగం.

శివలింగాలు ఐదు రకాలుగామనకు గోచరిస్తుంటాయి. తనంతటతానుగా అవతరిచినదిస్వయంభూలింగం. ధ్యానపూర్వకమైనది బిందు లింగం. మంత్రపూర్వకమైనది ప్రతిష్ఠాలింగం. నాలుగవది చర లింగం. ఐదవది శివుని విగ్రహమైన గురులింగం. ఈ పవిత్రభార తావనిలో కొన్నివేల శివలింగాలను దర్శించుకోవచ్చు. మరికొన్ని గ్రంథాలు శివలింగం యొక్క రంగు, ఆకారం, కొలతలననుసరిం చి శివలింగాలను నాలుగు విధాలుగా పేర్కొన్నాయఅవిఆధ్యం సురేధ్యం అనాధ్యంసర్వసమం1001 ముఖాలతో కనబడే శివలింగం ఆధ్యం 108 ముఖాలతో కనబడే శివలింగం సురే ధ్యం. ప్రస్తుతం ఉన్నవి, లేనివి అన్ని శివలింగరూపాలను అనా ధ్యం అంటున్నారు. ఒకటి నుంచిఐదుముఖాలుగల శివలింగాలుసర్వసమం.

ముఖలింగాలను మనం అరుదుగానే చూస్తుంటాం. ఏకముఖలిం గం, ద్విముఖలింగం, త్రిముఖలింగం, చతుర్ముఖలింగం, పంచ ముఖలింగం, షణ్ముఖలింగం అంటూ ముఖలింగాలను చూడ వచ్చు. అయితే ఆరుముఖాలు గల షణ్ముఖలింగాన్ని పూజించే పద్ధతి ప్రస్తుతం లేదు. ఈ ముఖలింగాలనుపూజించడం వల్ల ఇహంలోఅష్టైశ్వర్యాలు, పరంలోశివసాయుజ్యం లభిస్తుందనిపురాణవచనం.

స్వామి సర్వవ్యాపి కనుక ఆయనకు ఆకా రం ఉండదు. తానుఇతరులకు దర్శనమివ్వాలనుకున్నప్పుడు అంబతో కలిసి (సాంబ) దర్శనమిస్తుంటాడు. ఆ స్వామి రూపం లేని స్థితి నుంచి సాంబ మూర్తిగా దర్శనమివ్వడా నికి మధ్యలో మరొక రూపం ఉంది. దానినే అరూపమని అంటారు. అదేశివలింగం. శివలింగాలుఐదురకాలుగా మనకు గోచరిస్తుంటాయి. తనంతటతానుగా అవతరిచినదిస్వయంభూలింగం. ధ్యానపూర్వకమైనది బిందు లింగం. మంత్రపూర్వకమైనది ప్రతిష్ఠాలింగం. నాలుగవది చర లింగం. ఐదవది శివుని విగ్రహమైనగురులింగం.

ముఖలింగాలను మనం అరుదుగానే చూస్తుంటాం. ఏకముఖలిం గం, ద్విముఖలింగం, త్రిముఖలింగం, చతుర్ముఖలింగం, పంచ ముఖలింగం, షణ్ముఖలింగం అంటూ ముఖలింగాలను చూడ వచ్చు. అయితే ఆరుముఖాలు గల షణ్ముఖలింగాన్ని పూజించే పద్ధతి ప్రస్తుతం లేదు. ఈ ముఖలింగాలను పూజించడం వల్ల ఇహంలో అష్టైశ్వర్యాలు, పరంలో శివసాయుజ్యం లభిస్తుందని పురాణవచనం. ఏకముఖ లింగం:

ఈ లింగంలో శివుని యొక్క తత్పురుష రూపాన్ని దర్శించుకుం టాం. తూర్పుముఖంగా ఉండే ఏకముఖలింగం ఎరుపురంగులో పరమ శాంతంగా గోచరిస్తుంటుంది. సాధారణంగా ఈ లింగాలు శివ ఆలయాలలో నెట్కరుతిదిక్కులో ఉంటాయి. పదోన్నతి, అష్టైశ్వర్యాలను కోరుకునే భక్తులు, ఈ తత్పురుష లింగపూజలను గర్భాలయంలో ప్రతిష్ఠించుకుని పూజించే పద్ధతి లేదు. అలాగే ఈ ఏకముఖ లింగాలకు ఏక ముఖ రుద్రాక్షలతో 11-121 సంఖ్యలో మాలలను తయారుచేసి, లింగమూర్తికి అలంకరించి బిల్వదళాలతో పూజిస్తేమానసికశాంతి. ద్విములిగం

శివలింగానికి తూర్పు- పడమరల లో ముఖాలు కలిగి ఉండటం ద్విముఖలింగ లక్షణం. తూర్పుముఖం తుత్పురుష, పడమటి ముఖం సద్యోజాతం. వీరశెట్కవులు ఈ లింగాన్ని పూజిస్తుంటారు. ద్విముఖలింగ సన్నిధికి తూర్పు పడమర దిక్కులలో ద్వారాలను ఏరర్రచాలన్నది నియమం. ఈ లింగాన్ని ద్విముఖ రుద్రాక్షలతోపూజించాలి. ఈ లింగాలనుఆలయాలలో చూడలేము. త్రిముఖలింగం:

ఈ శివలింగం తూర్పు, ఉత్తర, దక్షిణముఖాలను కలిగి ఉంటుంది. తూర్పున ఉన్న తత్పురుష ముఖంచిరు నగవుతో, దక్షిణవెట్కపుగానున్న అఘోరముఖం కోపంతో, ఉత్తరంవెట్కపునున్న వామదేవముఖంమందహాసంతో గోచరిస్తుంటాయి. ఈ త్రిముఖలింగం సృష్టి, స్థితి, లయకారకులెట్కన త్రిమూర్తులను సూచిస్తోందని కొందరి భావన, మంత్రార్చనతో, త్రిముఖ రుద్రాక్షమాలను స్వామికి సమర్పించుకుని, మూడుదళాలల్వ పత్రాలతోఅర్చిస్తే సకలసంపదలు సమకూరుతాయి. చతుర్ముఖలింగం

నాలుగు ముఖాల ఈ లింగానికి తూర్పున తత్పురుషం, పడమట సద్యోజాతం, ఉత్తరాన వామదేవం, దక్షిణాన అఘోర ముఖాలున్నాయి. ఈ నాలుగుముఖాలను నాలుగు వేదమంత్రాలతో పూజిస్తుంటారు. ఈ లింగాన్ని చతుర్ముఖ రుద్రాక్షలతో అలంకరించి బిల్వపత్రపూజ చేస్తే, అలా పూజించినవారిమేధస్సు పెరుగుతుందనేదిఐతిహ్యం. గం

ఈ పంచముఖ లింగాలు చాలా అరుదుగా కనిపిస్తుం టాయి. నాలుగు దిక్కులలో నాలుగు ముఖాలతో, తూర్పువెట్క పున ఐదవముఖంతో స్వామి దర్శనమిస్తుంటాడు. ప్రస్తుతం నిర్మిస్తున్న శివాలయాలలో చాలా మంది పంచముఖ శివ లింగాలను ప్రతిష్ఠించుకుంటున్నారు. పంచముఖ రుద్రాక్ష మాలను స్వామికి అలంకరించి, పంచగవ్యంతో అభిషేకిం చి, బిల్వ పత్రాలతో అర్చించి, ఐదు విధాలెట్కన ఉపచారాలను చేసి, పంచ నెట్కవేద్యాలను నివేధించాలి. ఈ ఐదు ముఖాల నుంచి ఆగమాలు వెలువడినందువల్ల దీనిని 'శివాగమలింగం'అని

పంచముఖ లింగాలు చాలా అరుదుగా కనిపిస్తుంటాయి. నాలుగు దిక్కుల లో నాలుగు ముఖాలతో, తూర్పువెట్క పున ఐదవ ముఖంతో స్వామి దర్శనమిస్తుంటాడు. ప్రస్తు తం నిర్మిస్తున్న శివాలయాలలో చాలా మంది పంచముఖ శివ లింగాలను ప్రతిష్ఠించుకుంటు న్నారు. పంచముఖ రుద్రాక్ష మాలను స్వామికి అలంకరించి, పంచగవ్యంతో అభిషేకిం చి, బిల్వ పత్రాలతో అర్చించి, ఐదు విధాలెట్కనఉపచారాల ను చేసి,పంచనెట్కవేద్యాలను నివేధించాలి. షణ్ముఖలింగం:

ఈ లింగంలో నాలుగు ముఖాలు నాలుగు దిక్కులను చూస్తుండగా, ఐదవ ముఖం ఆకాశాన్నీ, ఆరవముఖం పాతా ళాన్ని చూస్తుంటాయి. ఈ ఆరు ముఖాల నుంచి వెలువడిన తేజఃపుంజాలతో శివుడు సుబ్రహ్మణ్య స్వామిని సృజించా డని పురాణకథనం. అలాగే పాలసముద్రాన్ని మధించినప్పు డు వెలువడిన హాలాహలాన్ని శివపరమాత్మ అథోముఖంతో స్వీకరించాడట అయితే ప్రస్తుతం ఎక్కడా మనం షణ్ముఖలిం గాన్ని దర్శించుకోలేము. ఇక, ఎవరెవరు ఏయే లింగాన్ని పూజిస్తే ఫలితం ఉంటుం దున్న విషయాన్ని కూడా మన పురాణాలు పేర్కొన్నాయి. బ్రహ్మవేత్తలు రసలింగాన్ని, క్షత్రియులు బాణలింగాన్ని, వ్యాపారస్తులు స్వర్ణలింగాన్ని, ఇతరులు శిలా లింగాన్ని పూజించాలి. వితంతువులు స్ఫటికలింగాన్ని లేక రసలిం గాన్ని అర్చిస్తే మంచిది. ఈ స్ఫటికలింగాన్ని అందరూ పూజించవచ్చు. ఏ లింగాన్ని పూజించడం వల్ల ఫలితమన్న విషయాన్ని లింగపురాణం 29 శివలింగాల తో వివరించింది.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల పిల్లలకు బుక్స్ పంపిణీ..



ఖమ్మం /వైరా నవంబర్ 28 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లయన్ మిట్టపల్లి నాగేశ్వరరావు అరుణ దంపతుల కుమార్తె స్వాతి రామకృష్ణ(%ఖూూ%) పెళ్లి రోజు పురస్కరించుకొని ఎస్సీ ఎస్టీ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో ఐదు మూడు తరగతుల పిల్లలకు బుక్స్ పెన్నులు ఎరేజర్స్ స్కేల్

40 మంది పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు, సెక్రటరీ అబ్బూరి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కౌన్సిలర్ బానోతు లక్ష్మీబాయి, క్లబ్ సభ్యులు మిట్టపల్లి శివ, నాగభూషణం ,మిట్టపల్లి వెంకటరమణ, ఏడు నూతల బుచ్చి రామారావు, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఎన్ వాణిశ్రీ, ఎస్ పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 28 :

గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అధికారం రావడం అదృష్టమని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు,జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబుప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎన్.ఎం.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన అభినందన సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి జనగామ జిల్లా కేంద్రంలో ఆధునిక సాంకేతికతతో అన్ని రకాల మౌలిక వసతులతో విద్యార్థులకు, నిరుద్యోగులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా జిల్లా గ్రంథాలయాన్ని త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మారుజోడు రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయం ఏర్పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, గ్రంథాలయాల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 7వ తేదీకి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల పై ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తుంటే బిఆర్ఎస్, బీజేపీ లు గగ్గోలు పెడుతూ గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఒకే ఏడాదిలో 20వేల 700పంట రుణాలను మాఫీ చేసిందని, అలాగే ఒకే ఏడాదిలో 50వేల ఉద్యోగ నియామకాలను చెప్పటిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు, రాష్ట్రంలో కేసీఆర్ విద్యా వ్యవస్థను నాశనం చేశారాని, దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధ్వంసం జరిగిందని ఆరోపించారు. నియంత పాలనతో అధికారాన్ని, ధరణిని అడ్డం పెట్టుకొని వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకున్నారని అన్నారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు లేదని స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ అనే పదం బిఆర్ఎస్ డిక్షనరీలోనే లేదని అన్నారు, బిఆర్ఎస్, బీజేపీ చేసే విష ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు ధీటుగా తిప్పి కొట్టాలని, సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూర్ జడ్పిహెచ్ఎస్ లో వంటగదిని పరిశీలించిన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాములు



ఖమ్మం/వైరా నవంబర్ 28 (అక్షరంన్యూస్)

ఎండిఎం పరిశీలించిన ప్రభుత్వ వైద్యాధికారి గురువారం జడ్పిహెచ్ఎస్ ఏనుకూరు లో

ఎండిఎం ను స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించి అందులో ఉన్న కూరగాయలను కూడా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. అలానే ఆ వంట పరిసర ప్రాంతాలను వంట వండుతున్న పాత్రలను బియ్యమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య సిహెచ్ఓ డి శివరావు దుర్గాప్రసాద్ హెచ్ఈఓ ఆశా వర్కర్ అనురాధ పాల్గొన్నారు.

## ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ... పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

ఖమ్మం/వైరా నవంబర్ 28 (అక్షరంన్యూస్)



బీసీ కులగణన విషయంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు

నమ్మవద్దని కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కుల గణన వల్ల జరిగే లాభాలు ఈ సర్వే వల్ల బీసీల్లోని పేద, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని సర్వే ద్వారా బీసీలకు జనాభా ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాలు, లోకల్ బాడీ ఎలక్షన్లో అవకాశం, ప్రభుత్వ పథకాలు అనేక రంగాల్లో అభివృద్ధి మన బీసీల వాటా మనకు వస్తుందని ఆయన అన్నారు. ప్రజలు ఈ సర్వేకి పూర్తిగా సహకరించాలని సర్వే తర్వాత స్మార్ట్ కార్డులు కూడా ప్రభుత్వం అందజేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుందని దానిలో భాగంగానే రైతులకు రూపాయలు 500 బోనస్ ఇచ్చినమాట నిలబెట్టుకున్నారని, కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూపాయిలు 500బోనస్ డబ్బులు జమ అవుతున్నందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొన్ని పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ప్రజలు వాటన్నింటినీ గమనిస్తున్నారని రాబోవు రోజులలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని ప్రజాపాలన అందిస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్లను మార్చండి..



డోర్నకల్ నుంచి మిర్యాలగూడ (జాన్ పహాడ్), గద్వాల్ బీజీ రైల్వే లైన్ అలైన్‌మెంట్ పునఃపరిశీలించండి..

ప్రత్యామ్నాయంగా డోర్నకల్ – వెన్నారం, మన్నెగూడెం..మరిపెడ, మోతె మీదుగా తుది అలైన్‌మెంట్ మంజూరు చేయండి..ఢిల్లీలో రైల్వే బోర్డు చైర్మన్ ను కోరిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే లైన్ మార్పు అనివార్యమంటూ.. సుదీర్ఘ వివరణ

ఖమ్మం/తల్లాడ నవంబర్ 28( అక్షరంన్యూస్)

ఖమ్మం: పాలేరు నియోజకవర్గ అన్ని మండలాల్లోని సారవంతమైన భూముల్లోంచి, స్తంభాద్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) అతి ఖరీదైన స్థలాల్లోంచి వెళ్లేలా ప్రతిపాదించిన డోర్నకల్ – మిర్యాలగూడ, గద్వాల రైల్వే లైన్ తో ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని.. లైన్ ను కచ్చితంగా మార్చాల్సిందేనని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను కోరారు. ఢిల్లీలో గురువారం రైల్వే ప్రధాన కార్యాలయంలో ఆయనను కలిసి.. ఈ మేరకు విన్నవించారు. డోర్నకల్ నుంచి వయా పాపడ్ పల్లి – జాన్ పహాడ్ ( మిర్యాలగూడ), అలాగే డోర్నకల్– గద్వాల రైల్వే లైన్లు పూర్తిగా పాలేరు నియోజకవర్గ%శీ% మీదుగా వెళ్లనుండడంతో.. ఈ ప్రాంత వాసులకు తీరని నష్టం తెలిపారు.

## కేంద్ర పెద్దలను కలుస్తాం.. సమస్యలు పరిష్కరించుకుంటాం..



ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీల మీడియా సమావేశంలో రామ సహాయం రఘురాం రెడ్డి..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)రాష్ట్రంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం..కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని.. ప్రజలకు మేలు జరగడమే తమ అంతిమ లక్ష్యమని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో.. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య.. తదితరులతో కలిసి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశానని.. దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రిని కూడా కలిసి సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని.. ఆ తర్వాత రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధినే ప్రధాన లక్ష్యమని ప్రకటించారు

# దళారులను ఆశ్రయించకుండ పత్తి కొనుగోలు కేంద్రానికి పత్తిని అమ్మి.. ప్రభుత్వం నిర్ణ యించిన ధర ను పొందాలి...

జిల్లా వ్యవసాయ అధికారి డి .పుల్లయ్య



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్) గురువారం జిల్లా వ్యవసాయ అధికారి డి .పుల్లయ్య , సత్తుపల్లి వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వి. శ్రీనివాసరెడ్డి తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ తో కలిసి తల్లాడ నందు ఉన్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిబంధనల ప్రకారంగా తేమ శాతం ఉన్న రైతుల పత్తి నీ వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా రైతులు దళారులను ఆశ్రయించకుండ పత్తి కొనుగోలు కేంద్రానికి పత్తిని అమ్మి ప్రభుత్వం నిర్ణ యించినధర పొందాలని రైతులకు వివారించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు, మార్కెట్, సిసిఐ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రాంతాల్లో వంట గ్యాస్ వెతలకు పరిష్కారమేంటి..?

- తెలంగాణలో గిరిజన కుటుంబాలకు 25 లక్షల సిలిండర్ల పంపిణీ ఏమైంది?
- ఇటీవల వంట నూనెల ధరలు పెరగడానికి కారణాలేంటి?
- ప్రజలపై భారం తగ్గించేందుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంటుంది..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి..
- దీనిపై.. లిఖిత పూర్వక సమాధానమిచ్చిన
- సంబంధిత కేంద్ర మంత్రులు ..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం: సుదూర ప్రాంతాల్లోని కొండా కోనల్లో నివసిస్తున్న ఆదివాసీ, గిరిజనులకు వంట గ్యాస్ సౌకర్యం కల్పించడం, తిరిగి సిలిండర్లలో ఎల్ పీజీ గ్యాస్ నింపించుకునేందుకు పడుతున్న కష్టాలకు పరిష్కార చర్యలు ఏం తీసుకుంటున్నారని.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో గురువారం ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ మేరకు ప్రశ్నను సంధిస్తూ.. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకం ద్వారా గిరిజనులకు ఏ మేరకు లబ్ధి చేకూరిందని అడిగారు. దీనికి కేంద్ర పెట్రోలియం, సహజవాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 2016 లో ఈ పథకం ప్రారంభించబడిందని.. వృద్ధ మహిళలు, ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాల వారికి వంట గ్యాస్ సౌకర్యం కల్పించడ%శీ% ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ ఏడాది నవంబర్ 1 నాటికి ఉజ్వల యోజన ద్వారా దేశంలో 3.13 కోట్ల కనెక్షన్లు ఇవ్వగా..ఇందులో తెలంగాణలో మొత్తం 11.85 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చినట్లు వివరించారు. తెలంగాణలో జిల్లాల వారీగా గణాంకాలను వెల్లడించగా .. ఇందులో ఖమ్మంలో 83,176 కనెక్షన్లు, భద్రాద్రి కొత్తగూడెం లో 71,556మందికి లబ్ధి చేకూరినట్లు తెలిపారు. వీరి సౌకర్యార్థం గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ షిప్ ల ద్వారా..ఎల్ పీజీ రీ ఫీలింగ్ వేగిరం చేశామని, సబ్సిడీని కొనసాగిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా.. సామూహిక అవగాహన శిబిరాలతో చైతన్య పరుస్తున్నామని వివరించారు.

### వంట నూనె ధరల పెంపుతో సామాన్యులపై భారం..

ఇటీవల దేశంలో వంట నూనెల ధరలు పెరగడానికి కారణమైన అంశాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందా..? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. వంట నూనెల ధరల పెంపుతో సామాన్యులు, చిరు వ్యాపారులపై భారం పడుతోందని పేర్కొన్నారు. దీనికి గాను.. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల సహాయ

మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బంభానియా లిఖితపూర్వక సమాధానమిచ్చారు. వంట నూనెల దేశీయ ఉత్పత్తి 57శాతం తగ్గిందని, దిగుమతుల కారణంగా ధరలు పెరిగాయని తెలిపారు. అంతర్జాతీయ, దేశీయ ధరలను కేంద్ర ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షిస్తోందని చెప్పారు. నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు వివిధ ఎడిబుల్ ఆయిల్ ల పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)ని రైతులకు అనుకూలంగా మార్చినట్లు తెలిపారు. వినియోగదారులు, రైతులు, వంటనూనె పరిశ్రమల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని.. ధరలు అందుబాటులోకి తెచ్చేందుకు విధానపరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# చలికాలంలో మండల ప్రజలు జాగ్రత్త..

**ముందు జాగ్రత్తలు పాటించాలి ..**

**తల్లాడ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

చలికాలంలో మండల ప్రజలు ముందస్తు

జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ రత్న మనోహర్ సూచించారు. ఈ సందర్భంగా తల్లాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కనిష్టస్థాయికి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న జలుబు, దగ్గు, జ్వరం, గొంతునొప్పి బాధితులు ఆసుపత్రులకు వరుస కడుతున్న న్యుమోనియా,

ఆస్తమా, గుండెజబ్బు రోగులు ముందు జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణుల సూచనలు...రాష్ట్రంలో చలి క్రమంగా పెరుగుతోం ది. జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఇంకా తగ్గే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ చెబుతోంది. వాతావరణంలో మార్పులు.. చలి తీవ్రత వల్ల రాష్ట్రంలో మ ళ్లీ జ్వరాల తీవ్రత పెరిగింది. జలుబు, దగ్గు జ్వరాలు, సీజనల్ ఇన్‌ఫ్లుయెంజా కేసులతో బాధితులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. గ తం వారం పది రోజులుగా ఎక్కడ చూసినా దగ్గు, జలుబు, తు మ్ము లు, ఫ్లూ సమస్యలతో బాధపడుతున్నవారే ఎక్కువగా కనిపిస్తున్నారు. రాష్ట్రంలో క్రమంగా చలి పెరుగుతుంటే, మరోవైపు జ్వరాలు దడపుటిస్తున్నాయి

అయితే రాష్ట్రంలో డెంగీ, మలేరియా, చికున్‌గున్యా కేసులు తగ్గుముఖం పడుతుండగా, చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, కేసులు పెరుగుతున్నాయి. అస్త మా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ప ల్మనరీ డిసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ము ప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడిచేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్నారులపై చలి తీవ్ర ప్రభావం చూపిస్తుందని చిన్న పిల్లల వైద్యులు తెలిపారు.

**-అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు**

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

### అస్తమా ఉంటే అవస్థే

అస్తమా, న్యుమోనియా, సిఓపిడి, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఎసి గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలని, మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దని, పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలని, గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలని, చలిగాలి ఉన్న సమయంలో పిల్లలు, వృద్ధులు బయట తిరగొద్దని పేర్కొంటున్నారు.

శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలని, వెచ్చని దుస్తులు, శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దని, గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలని, ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముందని పేర్కొంటున్నారు. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దని, వేడి ఆహారం తీసుకోవాలని చెబుతున్నారు. ఇఎన్‌టి సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలని మండల ప్రజలకు డాక్టర్ రత్న మనోహర్‌సూచిస్తున్నారు.

## విద్యార్థులకు జెర్సీలు బహుకరించిన మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి.....

భద్రాద్రి కొత్తగూడెం ,పినపాక నవంబర్28,(అక్షరంన్యూస్): క్రమశిక్షణ,పట్టుదలే విద్యార్థుల భవిష్యత్ ను నిర్ణయిస్తాయి జెర్సీల పంపిణీ లో మాజీ వైస్ ఎం పీ పీ కంది సుబ్బారెడ్డి. దేశ భవిష్యత్తును తరగతి గదులే నిర్ణయిస్తాయి అన్న మహానుభావుల సాక్షిగా క్రమశిక్షణ పట్టుదలే విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయి కి చేరుస్తాయని, ఉజ్వలమైన భవిష్యత్తును అందిస్తాయని పినపాక మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి అన్నారు.



గురువారం మండలం లోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ ఆర్ ఐ కంది విశ్వ భరత్ రెడ్డి , ఐ ఆర్ ఎస్ రాయ వెంకటేశ్వర రెడ్డి లు వితరణగా అందించిన 150 మంది విద్యార్థుల క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెచ్ ఎం కొమరం నాగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి పినపాక తహశీల్దార్ నరేష్, ఎంపిడిఓ రామకృష్ణ, ఏడూళ్ళ బయ్యారం ఎస్ ఐ రాజ్ కుమార్, గ్రామ పెద్దలు ముక్కు కేశి రెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, తోట గంగాధర్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయి లో ఐ ఆర్ ఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ట్రిపుల్ ఐటీ, సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా, ఎన్ ఆర్ ఐ లుగా, రాజకీయ నాయకులుగా, పాత్రికేయులుగా పాఠశాల, గ్రామ పేరు ప్రతిష్టలను ఖండాంతరాలు దాటించారు అన్నారు. వారి స్ఫూర్తి తో ఇప్పుడున్న విద్యార్థులు కూడా ఉన్నత స్థాయిలో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2024 – 2025 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి రూ 10 వేలు, ఏడూళ్ళ బయ్యారం గ్రామానికి చెందిన గంట రవీందర్ రెడ్డి రూ 5 వేలు నగదు బహుమతులుగా అందజేస్తామని ప్రకటించారు. ఎస్ ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నడవడిక చక్క దిద్దుకోవాలని , క్రమశిక్షణ పట్టుదలతో, ఉన్నతమైన వ్యక్తిత్వం పెంపొందించుకుంటే గొప్ప భవిష్యత్తు వుంటుందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి, పెరిగితే పిల్లలు ప్రయోజకులవుతారని పినపాక తహసిల్దార్ నరేష్ అన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపిడిఓ రామకృష్ణ, ఎస్ ఐ రాజ్ కుమార్, గ్రామ పెద్దలు ముక్కు కేశి రెడ్డి, ఉడుముల లక్ష్మా రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తోట గంగాధర్, పీ డీ వీరన్న, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

తన ఇంటి ముందే జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున మండలంలో జరిగింది. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం రంగం బంజరా గ్రామానికి చెందిన పినిశెట్టి నాగబాబు (34) తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఇంటి ముందే ఉన్న ప్రధాన రహదారిపై మూత్రవిసర్జన చేసేందుకు బయటకు వచ్చాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం

ఢీకొని తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు అన్న కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు తెలిపారు.

### చికత్స పొందుతూ యువకుడు మృతి..

చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు.

తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన దుగ్గిదేవర యశ్వంత్ ఫనీందర్(21) తన తండ్రి పొలం వద్దకు రమ్మని చెప్పగా ఫణిందర్ వెళ్లలేదు ఇంటికి వచ్చిన తండ్రి కొడుకుని మందలించాడు. మనస్థాపానికి గురైన యువకుడు ఈ నెల 23న పురుగుమందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న యువకున్ని కుటుంబ సభ్యులు ఖమ్మం ఓ హాస్పటల్లో అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించి గురువారం తెల్లవారుజామున మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జేవియర్ తెలిపారు.

## ట్రాక్టర్, లారీ ఢీకొని వ్యక్తి మృతి..ఇద్దరికి గాయాలు..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

తల్లాడ: ట్రాక్టర్, లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందగా ఇద్దరకి గాయాలైన సంఘటన గురువారం తల్లాడ ఎన్టీఆర్ కాలనీ సమీపంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ట్రాక్టర్ ద్వారా వరిగడ్డి లోడ్ చేసుకొని పొలాల్లో నుండి తల్లాడ ఎన్టీఆర్ కాలనీ సమీపంలోని ప్రధాన రహదారిపైకి వస్తుండగా తల్లాడ వైపు నుండి సత్తుపల్లి వెళుతున్న లారీ ఢీ కొట్టింది, ఈ ప్రమాదంలో వ్యవసాయ కూలీలు షేక్ మీరాకు తీవ్ర గాయాలుకాగ చీమకుర్తి వెంకన్న, కాలింగి సతీష్ లకు స్వల్ప గాయాలయ్యాయి స్థానికులు సహాయంతో ముగ్గురిని 108 వాహనంలో ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమించి షేక్ మీరా (38) మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఏన్కూర్ సాగర్ కాలువలో దూకి వ్యక్తి ఆత్మహత్య..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 28( అక్షరంన్యూస్)

తల్లాడ: సాగర్ కాలువలో దూకి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం తల్లాడ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన నోముల సత్యనారాయణ (30) ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఇతనికి ఏలూరుకు చెందిన శిరీష తో ఏడాదిన్నర క్రితం వివాహమైంది. వివాహ సమయంలో సుమారు రూ.5 లక్షలు అప్పు చేశాడు. మళ్లీ అప్పు చేసి ఆటో కొని తిప్పుతున్నాడు. ఈ క్రమంలో అప్పులు విషయంలో కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. అప్పులు తీర్చే మార్గం లేక మనస్తాపం చెందిన సత్యనారాయణ ఈనెల 26న ఇంటి నుండి కనిపించకుండా పోయి ఏన్కూర్ సమీపంలోని సాగర్ మేజర్ కెనాల్ లో దూకడంతో స్థానికులు పోలీసులు సమాచారం అందించారు. ఎస్ఐ రఫీ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజుల అనంతరం మృతదేహం లభ్యమైంది. పోలీసులు మృతుడు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా సత్యనారాయణగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏన్కూర్ ఎస్సై రఫీ తెలిపారు

## కేంద్ర పెద్దలను కలుస్తాం.. సమస్యలు పరిష్కరించుకుంటాం..



ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీల మీడియా సమావేశంలో రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం/తల్లాడ నవంబర్ 28 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం.. కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని.. ప్రజలకు మేలు జరగడమే తమ అంతిమ లక్ష్యమని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో.. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య.. తదితరులతో కలిసి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశానని.. దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రిని కూడా కలిసి సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని.. ఆ తర్వాత రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధినే ప్రధాన లక్ష్యమని ప్రకటించారు.

## ఆటో లో గిరిజన మహిళా ప్రసవం తల్లి బిడ్డ క్షేమము



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 28 / అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని పుర్య నాయక్ తండా లో గుంతల రోడ్లతో ఆటోలో మహిళ ప్రసవించిన ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. తండా వాసులు అందించిన వివరాల ప్రకారం... తండాకు చెందిన బానోతు స్వప్న పురిటి నొప్పులతో బాధపడుతోంది. కుటుంబీకులు ఆమెను ఆటోలో ఝరాసంగం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించే సమయంలో గుంతలు రోడ్డు కారణంగా సమయానికి చేరుకోక పోగా మార్గ మధ్యలో నడిరోడ్డుపై ఆటోలోనే ప్రసవించింది. తండాకు రోడ్డు పరిస్థితి దారుణంగా ఉందని అందుకు ఇతర వాహనాలు కొనసాగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 108 వాహనం సైతం రోడ్ల బాగులేని కారణంగానే కాల్ చేయలేదని ఆవేదన చెందారు.ఝరాసంగం మండల వైద్యాధికారికి సంప్రదించగా ఆటోలో ప్రసవించిన మాట వాస్తవమేనని ప్రస్తుతం ఝరాసంగం ప్రాథమిక కేంద్రంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని మండల వైద్యాధికారిని డాక్టర్ రమ్య పేర్కొన్నారు. శిశువు 2.5 కేజీలు ఉందని అన్నారు. అత్యవసర వైద్య సేవలకు 108 లేదా డాక్టర్లను సంప్రదించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాగా గత సంవత్సరం రామ్ చందర్ నాయక్ తాండకు చెందిన ఓ మహిళ సైతం రోడ్డుపై ప్రసవించిందని తండావాసులు గుర్తు చేసుకున్నారు.రాష్ట్రాలు మారి ప్రభుత్వాలు మారిన గిరిజన బతుకులు మాత్రం మారడం లేదు. ఎన్నికల సమయంలో గుర్తుకు వచ్చే తండాలు ఎన్నికలు ఫలితాలు వచ్చేసరికి తాండాలను, గ్రామాలను నాయకులు మరిచిపోవడం సర్వసాధారణమై పోయింది. ఝరాసంగం మండలంలోని పూర్యానాయక్, భోజనాయక్, టోప్యా నాయక్, రామ్ చందర్ నాయక్ తాండాలు నేటికీ రోడ్డు మార్గానికి నోచుకోలేదు. రోడ్ల కారణంగా అత్యవసర సమయంలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆయా ఆయా తాండాలకు చెందిన ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విజయవంతంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు..

**జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో విజేతలకు బహుమతులు ప్రదానం..**



ఖమ్మం/ తల్లాడ డవంబర్ 28 (అక్షరంన్యూస్ )

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్ సంబురాలు నయా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానం పొందిన వారు జిల్లా స్థాయికి హాజరయ్యారు. జిల్లా స్థాయి ప్రశ్నపత్రాలు మండల విద్యాశాఖ అధికారి. శైలజ లక్ష్మీ ఆవిష్కరించారు...ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని వెలికి తీయడానికి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి దశలోనే శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవడం వలన మూఢనమ్మకాలకు దూరంగా ఉండి, దేశ ప్రగతికి తోడ్పడటాలని సూచించారు, జిల్లా స్థాయి పోటీ పరీక్షలకు దాదాపు అన్ని మండలాల నుండి 240 మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఆయా విభాగాల వారిగా పరీక్ష, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలోప్రథమ – టివిఎం జీహెచ్ ఎస్ మధిరద్వితీయ – జెడ్పీ ఎస్ఎస్ జల్లేపల్లి తృతీయ – ఎన్ఎస్ సి ఖమ్మంప్రభుత్వ తెలుగు మీడియంలోప్రథమ– జెడ్పీ ఎస్ఎస్ అడసర్లపాడు, వేంసూరు మండలం, ద్వితీయ – జెడ్పీ ఎస్ఎస్ మహాదేవపురం, మధిరతృతీయ – జెడ్పీ ఎస్ఎస్ గుబ్బగుర్తి, కొనిజర్ల. బహుమతులు గెలుచుకున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలోప్రథమ –జవహర్ నవోదయ, పాలేరుద్వితీయ – టిజి ఆర్ఎస్ గర్ల్స్ వైరాతృతీయ – టిజిఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ కల్లూరుప్రైవేట్ పాఠశాలల నందుప్రథమ –హార్వెస్ట్ స్కూల్, ఖమ్మంద్వితీయ – గీతాంజలి ఖమ్మంతృతీయ – ఎస్ ఎఫ్ ఎస్ మధిరబహుమతులు పొందినారు వీరిలో ప్రథమ స్థానం పొందిన వారు డిసెంబర్ 14,15,16 తేదీలలో ఆదిలాబాద్ నందు జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు హాజరవుతారు అని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ మరియు రామారావు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు శివన్నారాయణ,ఎల్ వి రెడ్డి, తాతా రాఘవయ్య, ఎస్వీఆర్ పురుషోత్తం, శ్రీరాములు,ఐలయ్య,సీతారామారావు,రామకృష్ణ,డాన్ బాస్కో, వెంకటేశ్వర్లు,ప్రవీణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ని అభినందించిన ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 28 / అక్షరం న్యూస్

మహారాష్ట్ర నాందేడ్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టి ఎంపీ అభ్యర్థి బలవంత్ రావు రవీందర్ చవాన్ గెలుపులో కీలక పాత్ర పోసించినందున గురువారం పార్లమెంట్ లో ప్రియాంక గాంధీ, బలవంత్ రావు రవీందర్ చవాన్ గార్ల ప్రమాణస్వీకారం అనంతరం పార్లమెంట్ ఆవరణలో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ కి రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు.

## నేల రాలుతున్న తెల్ల బంగారం



సంగారెడ్డి / జహీరాబాద్ /ఝరాసంగం / నవంబర్ 28 / అక్షరం న్యూస్

రైతు బతుకు ఆగమవుతుంది. పత్తి రైతు బతుకు మరి దారుణంగా ఉంది. పత్తిని అమ్మబోతే అడవి, పత్తి తెంపబోతే కొరివిలాగా తయారైంది. అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోగా చేతికొచ్చిన పత్తిని తెంపేందుకు కూలీలు దొరకక అయోమయానికి గురవుతున్నారు. ఉన్న పత్తి నేల రాలుతోంది. గ్రామాల్లో కూలీలకు కిలో రూ.15 ఇస్తామన్న కూలీలు దొరకడం కష్టతరమవుతుంది. గురువారం " ఝరాసంగం మండలంలోని మేదపల్లి, ఈదులపల్లి, గినియార్ పల్లి, దేవరంపల్లి, ప్యారవరం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లగా గ్రామాలలో కూలీలు దొరకక పత్తి పొలాల్లోనే ఉండిపోయింది. ఉన్న కొంత పత్తి సైతం నేల రాలుతోంది.

పంట చేతికొచ్చే సమయానికి భారీ వర్షాలు కురవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వర్షాలు సమృద్ధిగా కురిసినప్పటికీ పంట కోత సమయంలో పక్షం రోజులు భారీ వర్షాలు కురిశాయి. పత్తి పంట ఎకరాకు సుమారుగా 8 క్వింటాలు దిగుబడి వస్తుందని రైతులు ఆశించారు. కానీ ఎకరాకు మూడు లేదా నాలుగు క్వింటాలు మాత్రమే దిగుబడి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి వర్షానికి తడిసి ఎండలకు ఎండి బరువు బరువు తగ్గింది. పత్తి బరువు రాక కోతకు కూలీలు దొరకడం లేదు. పత్తి ధర లేకపోవడంతో తీసిన పత్తిని రైతులు నిల్వ ఉంచడం పలు గ్రామాల్లో కనిపించింది. పత్తికి రక్షణగా రైతులు చలికి లెక్క చేయకుండా అక్కడే నిద్రిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 6.96 లక్షల ఎకరాలు వివిధ పంటలు సాగులో ఉంది. అందులో జహీరాబాద్ డివిజన్ పరిధిలో 62 వేల ఎకరాల్లో పత్తి సాగు ఉండగా ఝరాసంగం మండల వ్యాప్తంగా 25,450 వేల ఎకరాలలో సాగు చేశారు.




## అసెంబ్లీ సమావేశాల్లోగా హస్పిటల్ కార్మికుల జీతాలు పెంచాలి...



లేదంటే రాష్ట్ర వ్యాప్త సమ్మె...సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్...లి

సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 28 / అక్షరం న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు తక్షణమే, అసెంబ్లీ సమావేశాలలోగా ప్రభుత్వ నిర్ణయం తీసుకొని వేతనాలు పెంచాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేయడం జరుగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు జెండాను ఆవిష్కరించిన సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పూర్తిగా విస్మరించి పట్టించుకోకుండా వదిలేయడం సరైన పద్ధతి కాదని తక్షణమే కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ని సక్రమమైన పద్ధతిలో జమ చేయాలని సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వస్తున్న వేతనం లోంచి కూడా కాంట్రాక్టర్లు వేల రూపాయలు కాజేస్తున్నా చర్యలు తీసుకోకుండా చూస్తూ ఉండటం సరైన పద్ధతి కాదని తక్షణమే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని,గతంలో కూడా వేతనాలు పోరాడితేనే పెరిగాయని, పెంచుకున్న చరిత్ర ఉందని, భవిష్యత్తులోనూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ మహి, యూనియన్( సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఎలీషా నాయకులు పవన్ ముస్తఫా అఖిల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609